పుండరీకాక్షుడు, దామరాజు

నవయుగారంభము అను గాంధిమహోదయము

బెజవాడ, 1921

Record no. 208

Puṇḍarīkākṣuḍu, Dāmarāju

Navayugārambhamu anu Gāndhimahōdayamu

Bejavāḍa, 1921

Record no. 208

Bibliographic Record Target

పుండరీకాక్షుడు, దామరాజు.

నవయుగారంభము అను గాంధిమహోదయము / దామరాజు పుండరీకాక్షుడు.- 2. కూర్పు.- బెజవాడ : ఆంధ్రగ్రంథాలయముద్రాక్షరశాల, 1921.

(4), 60, 2 p. ;20 cm.

Record no. 208

Puṇḍarīkākṣuḍu, Dāmarāju.

Navayugārambhamu anu Gāndhimahōdayamu / Dāmarāju Puṇḍarīkākṣuḍu.- 2. kūrpu.- Bejavāḍa : Āṃdhragranthālayamudrākṣaraśāla, 1921.

(4), 60, 2 p. ;20 cm.

Record no. 208

894-8123
MI

570

570

570

570

570

శ్రీ

నవయుగారంభము.

అను

గాంధిమహోదయము

గ్రంథకర్త

దామరాజు పుండరీకాక్షుడు

గుంటూరు

రెండవ కూర్పు

ఆంధ్రగ్రంథాలయముద్రాక్షరశాల, బెజవాడ.

1921 ఏప్రియల్

టు] [వెల 0-8-0

ఆర్యులారా,

స్వరాజ్యసాధనకొరకు భరతవర్షము గాంధిమహాత్ముని నాయకత్వముక్రింద దృఢప్రయత్నము గావించుచున్న ఈసమయమున దేశభక్తులగు దామరాజుపుండరీకాక్షుడుగారు, ఆంధ్రమున "నవయుగారంభము" అనునాటకమును రచించి నూతనోద్యమ రహస్యములనుఆంధ్రదేశములో వెదజల్లుట కాలానుగుణ్యముగను దేశమున కెంతయు లాభకరముగను నున్నదని వేరుగ జెప్పనక్కరలేదు. ఇంతవరకు ఆంధ్రదేశములో రాజకీయనాటకములు లేనేలేవు. చారిత్రాత్మకనవలలు నాటకములువున్నను అవిప్రస్తుత స్థితి గతులకు పనికివచ్చునవిగావు. హిందూ మహమ్మదీయ వైషమ్యములుగోరంతలుకొండంతలుగాజేసి ముసల్మానులను దూషించిన వనేకములు గలవు. వాటివలన దేశమున కనర్థకము మాత్రమే కలుగు చున్నది. మనకుగావలసినది హిందూ మహమ్మదీయ సమ్మేళనము. భారతజాతియొక్క ఐకమత్యము. నిరంకుశ విదేశ ప్రభుత్వమునకు మారుగా బాధ్యతాయుత స్వదేశ ప్రభుత్వము. వీటినిబోధించు నాటకమును వ్రాయుటకు తగిన పాండిత్యము ఉత్సాహము దేశభక్తి ధైర్య సాహసములు గల నాటక వేత్తనేడు బయలుదేరి ముందు రాబోవువారికి మార్గదర్శకుడయినాడు. ఈనాటకము మిక్కిలి హృదయాకర్షకముగను రసవంతముగను ఆదర్శములను చక్కగా బోధించునదిగనుఉన్నది. ప్రస్తుత మహోద్యమము యొక్క మూలసూత్రమగు అహింసాత్మక దాస్యవిముక్తినిగూర్చి బాగుగా వర్ణించబడినది. గ్రంధకర్తకు నాటకరచనకిది ప్రథమప్రయత్నమయినను వారికిగల దేశసేవానిరతి వలన మంచి ద్రాక్షాపాకములోఅమరినది. ఇది వ్రాసిన గ్రంధకర్త ధన్యుడు. ఆంధ్రప్రజను దీనిని బాగుగా చదువుకొనియు ఆంధ్రనాటకులు దీనిని విరివిగా ప్రదర్శించియు ఆంధ్రదేశములో స్వరాజ్య ప్రబోధమునకు విశేషముగా తోడ్పడుదురని కోరుచున్నాను.

ఇట్లు విన్నవించు బుధవిధేయుడు,

అయ్యదేవర కాళేశ్వరరావు.

తొలిపలుకు.

పాఠకమహాశయులారా !

ఈ గ్రంథము చాల స్వల్పకాలములో వ్రాయబడినది. గొ సంకల్పమును మనస్సులో బెట్టుకొని ప్రస్తుత రాజకీయ విషయమ పామరజనులకు గూడ నర్థమగునట్లు నాటకరూపమున వ్రాయనెంచి ప్రారంభించితిని. ఇది మొదటిభాగమే. భాషాపరిశ్రమనెక్కువగా చేసి న వాడను కాకపోవుటచే లోపము లనేకము లుండవచ్చును. పండితు లు, కవులు, విమర్శకులు క్షమింప ప్రార్థితులు.

ఈ గ్రంథము మొదటి కూర్పు 1000 కాపీలును 10 రోజులలో ఖర్చయిపోయినవి. పని తొందరవలన రెండవకూర్పు వేయించుట కింతవరకు అవకాశము జిక్కినదిగాదు. మా స్వరాజ్యసోపాన గ్రంథపంక్తిలో మెంబర్లగు వారికి ఈ గ్రంథమును, గాంధి విజయమును గూడ నుచితముగా పంపబడును.

ఈ నాటకమునందలి దేవుడు, విష్ణుపాత్రములు వేరుగాదు. ఇరువురును ఒక్కటే. పాఠకులు అచ్చులోపములున్న సవరించుకొన ప్రార్థితులు. భాషావిషయక కవిత్వలోపముల మన్నింతురుగాక. ఈ నాటకమును ప్రదర్శించినను, పదిమందిలో చదివినను ప్రజలనుత్సాహపరచునని గట్టిగా చెప్పగలను.

పాఠకులు ప్రతిమాసమును వెలువడు గ్రంథములు విడివిడిగా కొనిన సంవత్సరమునకు రు 12 లకు తక్కువగాదు పైగా వి. పి. యార్డరు ఖర్చులు తగులును. కావున అందరును సంవత్సరము రు 5 లు కట్టి సభ్యులుగాచేరిన చాల లాభమును పొందుదురు. కా తము ఖర్చు నానాటికి పెచ్చుపెరుగుచున్నది. త్వరలో సభ్యులుగా చేరి మాకుత్సాహమును ప్రచురించుట కవకాశము నొసంగెదరని వేడుచున్నాము.

ఇట్లు విన్నవించు,
గ్రంథకర్త.

నాటకము నందలిపాత్రలు.

పురుషులు:—

దేవుడు
కృష్ణుడు
రాముడు
బుద్ధుడు
నారసింహుడు
మత్స్యావతారుడు
(మొదలగు నవతారములు)
మహమ్మదు
క్రైస్తు
తిలకు
గాంధి
కేల్కారు
రామచంద్రతిలక్. (తిలకుకొడుకు)
కపర్డీ
లజపతిలాయి
షౌకతాలీ
పాల్
వైద్యుడు
అరవిందస్వామి (అరవిందఘోషుకాడు)
ఇంగ్లీషురావు
దాస్యమూర్తి
స్వేచ్ఛారావు
దేశసేవకుడు
దేశభక్తుడు

స్త్రీలు:—

భరతమాత

విషయసూచిక

	పేజీలు
నాంది.	1—2
ఉపోద్ఘాతము	3—6
ప్రథమాంకము	
1 రంగము♦ఇంగ్లీషురావు అరవిందస్వాములవారు	7—12
2 రంగము♦దేవుడు	13—16
3 రంగము♦జగద్వ్యాపనసభ	17—28
ద్వితీయాంకము	
1 రంగము♦దాశ్యమూర్తి, స్వేచ్ఛారావు	29—32
2 రంగము♦తిలక్ మరణము	32—43
తృతీయాంకము.	
1 రంగము♦తిలకు స్వర్గారోహణ	44—48
2 రంగము♦స్వేచ్ఛారావు. అరవిందస్వామి	48—52
3 రంగము♦గాంధి మహోదయం	52—60
మంగళం.	60

సమాప్తము.

నాంది

శా॥ శ్రీరంజిల్ల వివాహమంటపమునన్ జెల్వారు బ్రహ్మణ్యులా
ప్పారన్ జేసెడు వేదఘోషములు, దేవవ్రాత సన్మోనిస్తో
త్రారావంబులు నొక్కటై చెలగి పర్వన్ సాంద్రఘోషాకృతిన్
భేరీశంఖ మృదంగ వాద్యరవముల్ పెన్మ్రోగి తమర్మ్రోగి- సొం
పారన్ వజ్రమణి ప్రభాకలితశయ్యన్ జేరి భూపుత్రికన్
గారాబంబున పెండ్లియాడెడు రమాకాంతుండు సమ్మోహనా
కారుండార్తజనావనుండు హరి లోకత్రాణుడా శౌరి, యా
శ్రీరాముం డనిశంబుమా భరత ధాత్రిన్ నిల్చి మమ్మేలుతన్॥

భారతమాత

శా॥ ఎందుఀ లేని ప్రసిద్ధ జీవనదులిందే కాలముఀ బారగా,
నందందుఀ దనరారు బచ్చిక బయళ్ళానందముఀ దోప, పూ
వుందోటల్ వనముల్ మహాటవులు విస్ఫూర్తిఀ విడంబింబ, చే
వఀ దర్పంబు యశంబుగల్గు తనయుల్ ప్రావీణ్యతన్ గూర్ప, ఆ
నందాబ్ధిఀ గడు నోలలాడు నవనీ నారీశిరోరత్న మీ
హిందూమాతప్రపూర్ణ వత్సలత మమ్మేలంగ ధ్యానించెదఀ॥

ఆంధ్రమాత

సీ॥ గౌతమీ కృష్ణానదీ తీరమందమౌ
జోడంచు చేలంపు సొగసుదోప
కొండవీడ్బొబ్బిలి కోటలు వక్షాన
కుచ కుంభముల స్ఫురించుచును వెలయ
శ్రీశైల తిర్పతిక్షేత్రముల్ వెలుగీను
నేత్రద్వయంబు వర్ణించుననగ
చిల్కూరునము ముద్దులొల్కు శిరంబున
వ్రేలాడు సొగసుల వేణిగాగ

తే॥ గీ॥ శ్రీభారతమాత గట్టిన చేలమందు
పైడి పూవుల మెరపించు పైటచెరుగు
బట్టి జీరాడు భారత పట్టివగుచు
నాడు కొనుముద్దులేఖ శ్రీయాంధ్రసీమ
వందన శతంబులమ్మ భవత్సుతులము॥

(అని చదివి సభపై పుష్పముల జల్లు ననంతరము నాటక
ప్రారంభము.)

నవయుగారంభము.

ఉపోద్ఘాతము.

[ప్రవేశము దేశభక్తుడు)

దే॥భ॥ ఏమి! యీకాలచక్రము ఎంతవేగముగ జరుగిడుచున్నది! భారతదేశ మెట్టిస్థితికి వచ్చినది. సకల సౌభాగ్య సంపన్నమై, పాడిపంటలచే తులదూగుచు అనృత, అధర్మ, అన్యాయవిహీనమై గంగోదక స్నానముచే పవిత్రవంతమై వేద వేదాంగ శాస్త్రజ్ఞులును, బలపరాక్రమ తేజోవంతులును, వాణిజ్య విశారద కోటీశ్వరులును, భూసార పరిగ్రహులును, అగునాలుగు జాతులను నాలుగు హస్తములచేవిఱ్ఱవీగెడు ఆయార్యావర్తదేశ మెక్కడ! ఎచ్చటచూచినను పాపముచే నావరింపబడి అన్నమో రామచంద్రా యని క్షామమునంబడి కొట్టుకొనుచు ధనధాన్యములను పరుల పాలుచేసికొని, స్వాతంత్ర్య మను మాట మరచిపోయి, దాస్యవృత్తియం దారితేరి, కోర్టులకును చదువులకును, ఇండ్లువాకిళ్ళు తెగనమ్మి ధారపోసి, తుదకు జీవచ్ఛవంబులవలె కాలముగడుపు పుత్రులను గల్గి, గుందుచున్న ఈ హిందూదేశ మెక్కడ! ఎంతదుస్థితివాటిల్లినది.

అదిగో నామిత్రుడగు దేశసేవకుడిటువచ్చుచున్నటులున్నాడు.

(ప్రవేశము దేశసేవకుడు.)

దే॥సే॥ ఓహో దేశభక్తుడు గారా! ఏమిటో యోచించుచున్నారే!

దే॥భ॥ ఏమిలేదండి ఎక్కడనుంచి రావడం?

దే॥సే॥ ఇంటినుంచేనండి. ఇవ్వాళ ఎవ్వరూ కనపడలేదు. ఇదేబయటికి రావడం.

దే॥భ॥ ఏమిటి విశేషాలు.

దే॥సే॥ ఏమున్నవి కాలము విశేషపూరితముగనే యున్నది. హిందూ దేశము దినదినప్రవర్ధమాన యగుచు, పూర్వ వైభమును మరలగాంచనున్నది. ఇది సంతోష విషయమేగదా!

దే॥భ॥ (తనలో)——ఇతని మనముగూడ దేశ విషయములచే నా మించుకొనబడి యున్నది. కాలస్వభావముగదా! (ప్రకాశముగా) మిత్రమా! మనదేశదుస్థితిని గూర్చి నేను విచారించుచుండగా నీవు సంతోషమనియెదవేమి? మన పూర్వవైభవమునుగోల్పోయి అధోగతి పాలైతిమిగదా యని చింతిల్లుచున్నాడను.

సీ॥ ధనధాన్యములరాశి యనుపేరుగోల్పోయి,
దీనతఁ గుందెడి దేశమయ్యె!
బలపరాక్రమములనిలయ మాదేశంబు,
పిడికి పందల కిప్డు పృథ్వియయ్యె!
పరమభక్తులకు స్థావరమైన వరభూమి,
దేవునే దలపని దేశమయ్యె!
దేశదేశములకు త్రెన్ను జూపెడిభూమి,
సాటివారలకొంత లోటువడియె

తే॥గీ॥ రాజరాజాధి రాజుల రమ్యభూమి
దాస్యవృత్తికి నిలయమౌ ధాత్రియయ్యె
నహహ! యానాటి రతనాలహైందవంబు
అకట! ఈనాటి వెతలొందు హైందవంబు
హస్తిమశ కాంతరంబను నట్లుగాదె॥

దే॥సే॥ అవును. అదియును సత్యమే. అయినను

తే॥గీ॥ అస్తమయ భానుడల పశ్చిమాబ్ధిగ్రుంకి
చండ మార్తాండుడౌచు ప్రచండతీక్ష్ణ
మొప్పఁబ్రత్యక్షమాయడే యుర్వికెల్ల

నవ్విధిఁ భారతవికాసమనెడు తీవ్ర
భానుడుదయించుచుండె సంబరముగాదె॥

ఎట్టులనిన,——

సీ॥ ఏవాడనరసినఁ దేవి భారతమాత
సేవ సేవయటంచుఁ జెవులఁబడెడు
ఎచటఁ జూచినగాని యిపుడేస్వరాజ్యంబు
గావలెనను గట్టికాంక్ష వొడమె
ఏపార్శ్వముఁగన్న నెల్లజాతులలోను
సర్వసౌభ్రాతృత్వ ముర్విఁజెలగు
ఎందుఁజూచిన "తిలక్" ఎటులఁగాంచిన "గాంధి"
మహనీయనామముల్ మహిని జెలగు

తే॥ గీ॥ దాస్యమోర్చెడు కాలంబు దాటిపోయె
స్వేచ్ఛగానుండ నభిలాష పెరిగిపోయె
అహహ! హిందూమతల్లికేమయ్యె కొదువ
పూర్వపుంవైభవంబిదే పొసగునింక॥

తిలకు మహారాజు దేశమున నాయకత్వము వహించి చక్రము ద్రిప్పుట మొదలుపెట్టినప్పటినుంచి, దేశస్థితికోలుకొనుచున్నది.

దే॥ భ॥ మరచితి. తిలక్ మహారాజుగారికేదో చాలా జబ్బుగానున్నదన్నారే! ఎలావున్నదో?

దే॥ సే॥ ఇంకాజబ్బేమిటండీ స్వర్గస్థులైరని మీరు వినలేదా?

దే॥ భ॥ హరిహరీ; ఎంతమాట విన్నామండి, అయితే ఇక మనగతి యేమిటి? ఆహా! ఎంతటిదుస్థితి! ఈయన యుగాంతరం దేశమేమగునో, ఇక లజపతిరాయిగారు, గాంధిగారు, అరవింద ఘోషుగారు మొదలయినవారున్నారులెండి.

దే॥ సే॥ ఏమోలెండి. అన్నిటిని భరించటానికి గాంధిమహాత్ముడేయున్నాడు. మీకు తెలియలేదా? తిలకుయుగంకాగానే గాంధియుగం వచ్చిందని వదంతులు బయలుదేరినవే.

దే॥ భ॥ అలాగా! ఎక్కడ అనుకుంటున్నారండి?

దే॥ సే॥ దేశమంతా వ్యాపించినది. ఈవిషయములో ఇవ్వాళ నాటకం గూడ చూపిస్తారట. మీరు వినలేదా

దే॥ భ॥ ఏమినాటకం?

దే॥ సే॥ "నవయుగారంభము" అను నాటకము. అందులో తిలకమూర్తి అవతారము చాలించటం, గాంధి గారిలో ఆ దైవతాంశ ప్రవేశించటం మొదలయినవి చాలా అద్భుతంగా వుండునట.

దే॥ భ॥ ఆ నాటకగ్రంధకర్త యెవరు. ఇదివరకిట్టి నాటకము లేమియున్నట్లు లేవే!

దే॥ సే॥ గుంటూరు వాస్తవ్యులగు దామరాజు పుండరీకాక్షుడుగారు గ్రంధకర్త. మనభాషలో ఇదియే మొదటినాటకము, ఇదివరకు రాజకీయసంబంధమైన నాటకము లేమియును లేవు.

దే॥ భ॥ అయితే నాటకము సులభశైలిలోనుండునా? పెద్దప్రబంధశైలిలోనుండునా?

దే॥ సే॥ లేదు లేదు. రాజకీయ విషయములలో ప్రబోధము గలిగించటయే వారి ముఖ్యాభిప్రాయము కావున, సామాన్యజనులకు అనగా ఏమిచదువురానివాళ్ళకు గూడా అర్ధమగునట్లు సంభాషణ యోగ్యమైన శైలిలో వ్రాసినారని నేనువిన్నాను.

దే॥ భ॥ అట్లయిన యీనాటకమును చూచితీరవలసినదే. వేళఅయిపోతున్నదే! మనము మొదలుపెట్టకముందే పోగలమా!

దే॥ సే॥ అదుగో సమ్మర్దము వినవచ్చుచున్నది. శీఘ్రముగ పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

నవయుగారంభము.

ప్రధమాంకము.

(ఒకటవ రంగము.)

(ప్రవేశము ఇంగ్లీషురావు ఆలోచించుచు)

ఇంగ్లీషు—ఇప్పుడొక పెద్ద ధర్మసందేహము వచ్చినది. ప్రపంచమాతట "మాకు స్వాతంత్ర్యముకావాలి "నిరంకుశాధికారంపనికిరాదు" అనుకలవరం పుట్టినది. ఈస్వతంత్రాభిలాష రోజురోజుకు పెచ్చు పెరిగి పోవుచున్నది. ప్రపంచమంతా వ్యాపించి పోవుచున్నది. ఇది కాలప్రవాహమంటారు. బాగానేవున్నది. కాని దేవుడు విషయములో ఇప్పుడుగొప్పసందేహము గలిగింది. ఇతడుసృష్టినంతా పరిపాలిస్తారంటారు గదా! ఎట్లాపరిపాలించుతాడు? మననెవ్వరిని అడుగకుండా నిరంకుశాధికారము చేస్తున్నాడా లేదా? ఆలా అయేట్టయితే మనభూమిలో మట్టుకు ఎందుకు నిరంకుశాధికారము చేయకూడదు. "యథారాజా తథాప్రజా" అన్నట్లు మనకెల్లరికి లోకప్రభువైన దేవుడే ఆలా చేస్తూవున్నప్పుడు, మనరాజులుమట్టుకు ఎందుకుచెయ్యగూడదు? ఈధర్మసందేహము నన్ను వేధిస్తున్నది. ఎవడిదగ్గరకుపోతే తీరుతుంది (యోచించి) ఓహో! నారదుని మరిపించుతాడేమో అన్నట్లుగా మన అరవిందస్వాములవారు గొప్పత్రిలోకసంచారి. ఆనారదులవారు త్రిలోక సంచారంచేస్తే, ఈయన బుద్ధి త్రిలోకసంచారం చేసి ఎక్కడెక్కడ వుండే రహస్యములు జ్యోతిష్యంచెప్పుతుంది. ఆయనకు ప్రతిరోజు ఈదారిని యీవేళటప్పుడే పోయేఅలవాటు. ఆయనదగ్గరగాని ఈధర్మసందేహంతీరదు. కాబట్టి ఆయనకొరకిచ్చటనే కనిపెట్టుకొనియుండెదను. వచ్చేవేళగూడ అయింది (పరికించిచూచి) అదుగో రానేవచ్చాడు.

(ప్రవేశము అరవిందస్వామి)

అర॥ జేయ్ శంకరభగవాన్ జేయ్.

ఇంగ్లీ॥ అయ్యా అరవిందస్వాములవారూ నమస్కారం తమదర్శనానికే వస్తున్నాను.

అర॥ ఎవరది ఓహో ఇంగ్లీషురావుగారా! నాకు చత్వారం? బొత్తుగా కండ్లుకనబడక వచ్చింది ఏమండీ విశేషములు.

ఇం॥ ఇప్పుడొక ధర్మసందేహము వచ్చిందండి. దానిని తమరేతీర్చాలె.

అర॥ సరి మమ్ములను జూచుటతోడనే మీకు ధర్మసందేహాలే, సరే కానీయండి సెలవియ్యండి.

ఇం॥ ఏమిలేదండి. మనమంతా స్వరాజ్యము కావాలి, స్వతంత్రము కావలె అని తల్లకిందులవుతున్నాముగదా, దేవుడు లోకాన్నంతా ఎట్లారాజ్యము చేస్తున్నాడు ? అతడొక్కడు నిరంకుశాధికారము చేయుచున్నాడా లేదా ? లేకపోతే మనందరికి ఎందుకు లోకరాజ్యము చెయ్యటములో ప్రాతినిధ్యము ఇయ్యటంలేదు ? దీనికి కారణం ఏమిటో, మీరుతప్ప ఇక యెవ్వరు చెప్పేవారు లేరనిమీదర్శనంచేశాను.

అర॥ సరే ఇదెంతభాగ్యంలెండి అయితే దేవుడికి మనుష్యులకు పోటీపెట్టినారూ ?

ఇం॥ పోటీగాదండీ ఆయనే చెయ్యకపోతే మనమెందుకుచెయ్యాలి? "యథారాజా తథాప్రజా" అన్నారు.

అర॥ అట్లయిన వినండి—

దేవుడు సర్వవ్యాపకుడు, సర్వమయుడు, సర్వస్వాతంత్ర్యుడు అట్లని ఆయన ఇష్టమువచ్చినట్లే లోకము పరిపాలించుచున్నాడు గాని, మన నడిగి చేయుచున్నాడా? అనిగదా ప్రశ్న? బాగానేయున్నది. అయితే దేవుడు ధర్మమూర్తిఅంటారు విన్నారా!

ఇం॥ ఆ, మనపురాణాల్లో అంటారులెండి.

అర॥ పురాణాలలో అనుటగాదు. ఆయన నిశ్చయముగా ధర్మమూర్తియే. దీనికి గొప్ప నిదర్శనము సృష్టివైచిత్ర్యమే. కన్నులున్న ప్రతివానికిని పరమేశ్వరుని ధర్మస్వరూపము గోచరము కాకపోదు. చూడండి వాడిప్రజ్ఞ—వాడి ఔదార్యము.—ఏజంతువుకే సాధనలు కావలెనో ఏ జంతువు కేఅవయవము లుండవలయునో, ఏకాలమున కేది యెట్లుండవలయునో, ఇవి అన్నీ గమనించి రాజ్యము చేస్తున్నాడు. చీమ దోమ దగ్గరనుంచి ఏనుగు పెద్దపులి, సింహామువరకు అన్నిజంతువులకు వాటికి తగిన వసతులు,సంరక్షణ జేసుకోటానికి సదుపాయములు వాటికి పెట్టినాడు. పక్షులకుకావలసిన వాయుగమనము వగయిరా వాటికి యేర్పరచినాడు. చలిదేశములలో నుండు జంతువులకు వంటినిండా ఉన్ని వెచ్చగా ఉండేటట్లు పుట్టించినాడు. వేడిదేశములో నుండు వానికి నున్నని దేహములను పెట్టినాడు. ఇవిఅన్ని ఎందుకు— మనగతి చూడండి. మనను పుట్టించి ఊరుకోరాదు? అట్లుచేయడు. మనకు గావలసిన పంటపండించు చున్నాడు, వర్షము కురిపించుచున్నాడు, అన్ని సదుపాయములు చూపుతున్నాడు.

ఇం॥ (తనలో) సరే ఈయనమెట్టవేదాంతంలో పడి"నాపాయింటు" తప్పిస్తున్నాడు

(ప్రకాశముగా) అయితే ఏమంటారండి! ఇవిఅన్ని నేచర్ అంటే స్వభావంవల్ల జరుగుతున్నవి. దానికి నాప్రశ్నకు సంబంధమేమిటి?

అర॥ తొందరపడికండి "నేచర" నండి అన్నేచరనండి! మాహిందూ ముండాకొడుకులము దైవమనుకుంటాము. పేరెలావుంటే ఏమిలెండి. ఇప్పుడు నేనుచెప్పినదంతా ఎవరిదో ఒకరిది, (నేచరుదో, దేవుడిదో) దయాస్వభావము తెలియజేస్తుందా లేదా?

ఇం॥ అవును దానివల్ల మనకు స్వాతంత్ర్యమెట్లా యిచ్చాడు? ఆయన పరిపాలనలో మనఅధికారమేమున్నది!

అర॥ ఇక అది తెలుసుకొనుటకేమికష్టము- మనకుకావలసినది ధర్మ పరిపాలనము. ఇప్పుడీ కాలములో అధర్మము పాడయిపోయింది కాబట్టి, మనము నోరుచేసుకోవలసి వచ్చింది. "నావిష్ణుః పృధివీపతిః" అని అన్నారంటే మనరాజులనన్నారు. ఆకాలములో హరిశ్చంద్రుడు, ధర్మరాజు, శ్రీరాములవారు మొదలయినవారి నన్నారు. వారికి చెల్లినది.

ఇం॥ అవునండీ ఇప్పుడు మనయిష్టప్రకారము లోకరాజ్యము జరుగుతున్నదా? లేక దేవుడొక్కడే నిరంకుశాధికారము చేస్తున్నాడా? నాకు కావలసిందదేపాయింటు. మీకు తెలిస్తేచెప్పండి లేకపోతే మీకొక నమస్కారము.

అర॥ ఓరి, మీయమ్మకడుపు బంగారంగాను, నేను చెప్పేదంతా ఏమిటండీ! మనయిష్టము ధర్మరాజ్యము గదా ఆ ధర్మరాజ్యమునాపరమేశ్వరుడు సాగించుచున్నాడు. కాబట్టి మనయిష్టప్రకారమే ఆయన రాజ్యముచేయుచున్నాడు.

ఇం॥ (తనలో) ఈయన లాజిక్కు (తర్కము) మాట్లాడుతున్నాడే ఇందులో Fallacyఫాలిసీ (తప్పు) ఏమైనా ఉందేమో చూతాము (ఆలోచించి) ఆ——
(ప్రకాశముగా) మీరుచెప్పింది తప్పుతర్కమండీ! ఒకవేళ మన ధర్మరాజ్యము కోరకపోతేనో

అర॥ భేష్ బాగుంది అప్పుడు దేవుడు మనపై రాజ్యముచెయ్యడు. మీ ఇంగ్లీషులో Satanసాతాన్ అంటారే అనిశాచరుడు మీ మీద రాజ్యముచేస్తాడు.

ఇం॥ పోనియ్యిలెండిగాని మనయిష్టము——ఆయనకెలా తెలుస్తుంది. మనము ఎవ్వరిద్వారా చెప్పంపుతాం

అర॥ మనఅంతరాత్మలోనే దేవుడున్నాడు. కావున ఆయనకు తెలియనిదున్నదా?

ఇం॥ ఆలాఅయితే ఆయన కందరు సమానులంటారుగదా! ఒకడికి అదృష్టం, ఇంకొకడికి, దురదృష్టం ఎందుచేత?

అర॥ అవిఅన్నియు మనకర్మపై ఆధార పడియుండును. అనగా మనముచేయు పనులపై ఆధారపడియుండును.

ఇం॥ మనపనులన్నీ అయన ఎలాచూస్తాడండీ! మళ్ళీఆయన సర్వమయుడంటారు? అంతేనా? ఇదిఅంతా గుండ్రగా సున్నాచుట్టితే అందులో ఎక్కడబయలుదేరినా మళ్లీ అక్కడికే వస్తాము, దీనినే "Travelling in a circle" "సున్నాలో ప్రయాణం" అంటారు. అలావున్నది. మీరుచెప్పడం. అన్నిటికిఒకటే జవాబు చెప్పతారు. మన వేదాంతంలో ఉండే గోలఇదే.

అర॥ సరే అంత గాభరా పడతారేమండీ! పోనీ ఇంకొకటి చెప్పతా వినండి. ఇప్పుడు ప్రపంచకములో అవతారములని, దేవుడే ఆ అవతారము లెత్తినాడని, అంటారు మీరునమ్మదురా!

ఇం॥ ఏమోలెండి అంటారు.

అర॥ పోనీ మీక్రైస్తవు——

ఇం॥ మీక్రైస్తవులంటున్నారే, మేమూ హిందువులమేనండి. కాకపోతే మేము కాస్త బుర్రవుపయోగించి ఆలోచిస్తాము. మీకు మాకు అంతేభేదము

అర॥ మాకాబుర్రలు వద్దులెండి. ఇంతకు నేను చెప్పినదేమంటే, క్రిస్టియనులు దేవుడుకొడుకనిక్రైస్తును, మహమ్మదీయులు దేవునిరాయభారి మహమ్మదని, అంటారు నమ్ముతారా?

ఇం॥ అవుననుకోండీ చివరకు "పాయింటు" తేల్చండీ. ఇట్లా సోదిపెట్టుకుంటే మేమేమివాదనలు చేస్తాము

అర॥ ఇంకా పాయింటేమున్నది. వాళ్ళెలానమ్ముతారో, మనము అలాగే దేవుడు అవతారము లెత్తెనని నమ్ముచున్నాము. ఈలా ఈ అవతారపురుషులు సృష్ట్యాదినుండి వచ్చుచున్నారు. మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, రామ, శ్రీకృష్ణ, బుద్ధ, ఈ తొమ్మిదిన్నీ, ఇక యీయుగములోపుట్టే కల్కావతారము—దశావతారాలని మనమంటాము. వీనికి తోడుక్రైస్తును మహమ్మదునుచేర్చుకుంటేపన్నెండయినవి. ఈ పన్నెండవతారములు భూమిలో పుట్టి, పిపీలికాది బ్రహ్మపర్యంతము సర్వసృష్టిని దెలిసికొని పరమేశ్వరునితో ఐక్యమయినారు. వీరంతా మనస్థితిగతులు దేవుడికి చెప్పకుండా వున్నారా ? ఆయన వీరినడుగడా?

ఇం॥ తనలో (బాగుంది కొంచెముదారికి వస్తూవున్నాడు)
(ప్రకాశముగా) ఎలాగండీ? ఇంకాకొంచెము గూఢము విప్పి చెప్పండీ

అర॥ ఇంకాగూఢ మేమున్నది ? పోనీ ఇలాచెప్పతా వినండి—ఈ పదకొండవతారములు భూమిలో మనతో కలసిమెలసివున్నారు కావున, వీరిని మనపెద్దలు మనందరితరఫున ప్రతినిధులనుగా పంపినారు. దేవుడు వీరినందరిని ఒక శాసనసభ నేర్పరచి ఆ సభాసమ్మతముగ రాజ్యముచేయుచుండును. ఇకో ఈయుగములో కలికి పుట్టవలె, మనమాయనను మన ప్రతినిధిగా పంపవలెను. ఆయన ద్వారా మన కష్టనిష్ఠురములన్నీ తీరును.

ఇం॥ బాగున్నదండీ. ఇప్పుడు నాకునచ్చింది. ఇలా మొదటనేచెప్పకూడదూ? అయితే యింకాకలికి యెప్పుడు పుట్టుతాడో, ఇదివరకు వీరభోగవసంతరాయుడు పుట్టుతాడు, పుడతాడన్నారు ఏదీ లేదు.

అర॥ ఏమో లేదని ఎలాఅంటారు. ఎక్కడపుట్టియున్నాడో! మన జ్యోతిశ్శాస్త్రములో గార్గ్యనాడిలో చెప్పేయున్నది. ఒకమహా

పురుషుడు పుట్టుననిన్ని, ఆయనకు అర్ధవయస్సు ముగియుటతోటే ప్రపంచముమీద గొప్పమార్పువచ్చుననిన్ని, వ్రాసేయున్నది. అనుష్టాన సమయమయినది. సెలవు తీసుకుంటా

ఇం॥ (తనలో) ఇటువంటివి ఇదివరకు సేనాచెప్పారులెండి
(పై) చిత్తము. శాస్త్రిలుగారూ తమకుచాలాశ్రమ యిచ్చాను. క్షమించాలి.

అర॥ శ్రమయేమున్నదండి! ఇంతకు మీరుతృప్తిచెందినారు. అదిమాకు కావలసినది. సెలవు. (అని నిష్క్రమించును.)

ఇం॥ ఈ తడవ కలిసిన స్టేమట్టుకు అయనకు బాగానూరిపోసి పంపించాలె, లేకపోతే డూ,డూ,బసవన్న అని దేవుడుతో "కంకర"యితే లాభములేదు. ఇంకా మా కీబానిసత్వ మేమిటి ! దేవుడికేమయినా కోపమువస్తుందేమో! మాయింటాబిడకు జబ్బుగూడా చేసింది. ఇకపోతా (అని నిష్క్రమించును.)

రెండవరంగము.

(ప్రవేశము దేవుడు.)

దేవు॥

ఉ॥ కొందరు రామ, కృష్ణయని కొందరు క్రైస్తు మహమ్మదందు, న
న్నెందరొ యెన్నిరీతులనొ యెంచుచు రాష్ట్రలు, నాకునెల్ల, రా
నందము నొందుచుందును జనంబులు పూతమనస్కులై నను
డెందమునన్ దలంచిన,*నటింపులు,♦నాస్తిక మోర్వనెచ్చటన్॥

మరియు ॥

గీ॥ హిందువులు నన్ను "విష్ణు"ని యెంచుదురు, మ
హమ్మదీయు "లలా" యని యందురవని

---

* చిత్తము చెప్పులపీద భక్తి శివునిమీద అన్నట్లు.
♦ దేవుడు లేడనుట.

క్రైస్తవులు క్రైస్తు తండ్రినిగా దలంతు
రింక కొందరూరక జగదీశ్వరుడని
బ్రహ్మమంచును పరిపరి భంగులఁ ద
లంచుచుండు రాప్తులెల్లరును నాకు॥

మరియును శిలావిగ్రహములను పూజించువారును, జంతు వృక్షమయ సృష్టినారాధించువారును, మరికొందరే బాహ్యాలక్షమును లేక మనస్సులో నన్నుగూర్చి యర్చించు వారును, ఇంక ననేకులనేకవిధంబుల నన్నెంచువారునుగలరు. ఎందరెన్ని విధములనైనను మనస్ఫూర్తిగా పవిత్రభావములతో నన్నుదలంతు రేని వారందరును నాకాప్తులే. వారికే నాసాన్నిధ్య ఫలంబులభించును. అన్నిమతములవారును, అన్ని జాతులవారును, అన్ని దేశములవారును, అన్నిరంగులవారును నాకుసమానులే: ధర్మపద్ధతులతప్పక, అహంకారము నడంచుకొని పవిత్రభావములను గలిగి నిర్మలిన హృదయములతో నన్నెవరు సేవింతురో వారు నాకు సమీపభాంధవులు.

మరియు పిపీలికాది సమస్త ప్రాణికోటియును; సువర్లోక భువర్లోక, మర్త్యలోకాది లోకంబులన్నియు, దైవ, మనుష్యరాక్షస జాతులను, చరాచరములును, సర్వము—నాయధీనమందున్నవి. ఎచ్చట యేచీమ చిటుక్కుమనినను నాయనుజ్ఞలేనిదే జరుగదు.

శా॥ నేనే సృష్టియొనర్చి త్రిభువనపంక్తిన్ సర్వముం నాదుస్వా
ధీనంబై దనరారు నెల్లపుడు పృథ్వీరాజ్యమెల్లన్ మదీ
యానుజ్ఞానుమతంబుగా జరుగు; నాకడ్డంబు రారెవ్వ రిం
దే నేరీతినొనర్చినన్; మరియు నాయిష్టంబె సర్వంబగున్॥

అట్లని నిరంకుశాధికారము సాగించునంతటి మూఢుడను గాను, సర్వత్రా ధర్మమునకు కట్టుబడియుండవలెను, సర్వస్వతంత్రుడగదా యని యిష్టమువచ్చినట్లు జరిగించుటకు, వీలులేదు.

కలియుగమునందు స్వాతంత్ర్యాభిలాష పెచ్చుపెరిగియుండును. భూలోకమున సర్వప్రాణికోటియును స్వతంత్ర ప్రియులై స్వేచ్ఛావృత్తి నాశించుచుండును: కావున భూలోక భారమంతయు నిర్వహించుట నాకొక్కడికి భారమని కొందరి ధర్మమూర్తులను సృష్టించితిని. వారెల్లరు మదీయాంశ సంభవులై సమయానుసారముగా భూలోకమున నవతరించి, సర్వ ప్రాణికోటికిని పరిచయులై, అధర్మము నణంచి రాక్షసచర్యలను రూపుమాన్పి, ధర్మసంస్థాపనంబొనరించి, వారివారివిధ్యుక్తములను నెరవేర్చి మరల నాలోచేరుచుండెడివారు. అట్టివారికి వెంటనే ప్రత్యేకసృష్టి గలిగించి నాతోపాటు సమానహక్కులనిచ్చి లోకరాజ్యమును సాగించుటలో వారికధికారమొసంగితిని, సృష్టిప్రపంచముతో కలసిమెలసి వర్తించినవారగుటచే, సృష్టికెల్లయు వారు సరియయిన ప్రతినిధులు, వారి సాయముచే లోకరాజ్యమును ధర్మమార్గమున సాగించుచుంటిని. వివిధ స్వరూపంబుల నేనిదివరకొనర్చిన కార్యము లెవ్వియనిన.

సీ॥ మత్స్యావతారినై మహినాల్గువేదముల్
సాధించి బ్రహ్మకొసంగినాడ
కూర్మావతారినై ఘోరాబ్ధి గిరిమోచి
అమృత మిప్పించితి నమరతతికి
వరహావతారినై ధరను హిరణ్యాక్షు
క్రోర్యాసలము నుండి గాదినాడ
నరహరినై హిరణ్యకశిపు దునుమాడి
విజయ ధ్వజంబు స్థాపించినాడ
వామనమూర్తినై బ్రహ్మాండముఁగొల్చి
బలిగర్వమును భంగపరచినాడ
పరశురాముండనై బలమదాంధుల క్షత్రి
యులను నిర్మూలంబుసలిపినాడ

రామావతారినై రావణుఁ గూల్చి స
త్ప్రభులక్షణముల గన్పరచినాఁడ
కృష్ణావతారినై గీతోపదేశంబు
గావించి ధర్మంబు గాచినాఁడ
బుద్ధదేవుఁడనై ప్రబోధించి ధరనహింసా
మాధురిమ వెదజల్లినాఁడ
క్రీస్తవమూర్తినై ప్రజలలో సర్వ సా
భ్రాతృప్రేమంబు నేర్పరచినాఁడ
ధర మహమ్మదునై మతంబులెన్నైనియు
దేవుఁడొక్కఁడెయంచు దెలిపినాఁడ

తే॥ గీ॥ కలియుగంబున జన్మింపవలయునింక
కలికినై కొన్నిరూపంబు లిల వెలుంగ
నందు ప్రథమాంశగా తిలక్ నైతి నింక
గాంధిఁగావలె ధర్మంబు గాచుకొఱకు॥

ఇందు మొదటి పదకొండవతారములాయా రూపంబులఁ చా లించి నన్ను చేరంగనే, వారినెల్లర నాయాయవతార నామంబులనే నిలిపి, వారికి లోకపాలనాధికారమునందు హక్కునిచ్చి ఒక మహాశాసనసభ నిర్మించితిని. అసభకు నేనగ్రాసనాధిపతి గాను, వారెల్లరును ప్రతినిధులుగాను, ఉండి లోకరాజ్య మేలుచుందుము. ఈ శాసనసభగూడి చాలకాలమగుటచే ఈ రోజే సమావేశము కానున్నది. విషయములు చాలనిర్ణయించబడవలసి యున్నవి. ఇప్పటికే చాల కాలాతీతమైనది. నాకొఱకు వారెల్లరు వేచియుందురు. గాన నేనచటికి శీఘ్రముగ నరుదెంచెదను.

(నిష్క్రమించును.)

మూడవరంగము.

దైవసభ.

(నవావతారములు వరుసగా)
రాముడు, కృష్ణుడు, పరశురాముడు, బుద్ధుడు, నారశింహుడు
మత్స్యావతారుడుడు. మొ॥ క్రీస్తు, మహమ్మదు
[అందరు సభలోకూర్చునియుండగా]

(ప్రవేశము దేవుడు.) (అధ్యక్షుని పీఠమధిష్ఠించును.)
సభలో (శ్రీమద్రమారమణ గోవిందోహరి.)
[అని లేచి కరతాళ ధ్వనులు గావింతురు.]

దేవు॥

తే॥గీ॥ సర్వశాసన నిర్మాణసభ్యులార
కలియుగంబాదిగా సభగలియ లేదు
విషయములు వేనవేలుగ పెరిగిపోయె
ధర్మసూత్రాను సారనిర్ధారణంబు
సలుపగావలె నీ సభాస్థలిని నేడు॥

దైవతాంశులారా! జగచ్ఛాసననిర్మాణ మహాసభాసభ్యులారా! నేను మిమ్మందరిని నాకొఱకై వేచియుంచినందుకు క్షమింతురుగాక. నేటి కార్యక్రమము చాల దీర్ఘముగ నున్నది. సభ సమావేశమై చాలకాలము గడచుటచేత మీరందరనేక విషయముల చర్చించుటకును, నేనొనర్చిన కార్యంబులన్నియు వినుటకును అతి కుతూహలులై యుండవచ్చును. ఈమహాసభ యందు మీలో ననేకు లనేకప్రశ్నంబు లడుగుటకై తెలియబరచియున్నారు. పృథ్వినుండి భరతమాత కొన్ని విన్నపముల బంపుకొని యున్నది. ఇంక నేను స్వయముగా మీయనుమతికై యుంచబోవు అత్యవసర విషయములనేకము లున్నవి. కావున మొట్ట

మొదట మీరడుగు ప్రశ్నంబులకు ప్రత్యుత్తరమిచ్చి తదుపరి తక్కిన కార్యక్రమము జరిగించుదము. మీయనుజ్ఞ యైనచో ప్రారంభించెదను.

(అందరు, అవశ్యము. అవశ్యము. కరతాళధ్వనులు.)

దే॥ అట్లయిన మొట్టమొదట క్రైస్తవమూర్తి యడుగనెంచిన ప్రశ్న లడుగవచ్చును.

క్రై॥ తండ్రీ, జగత్ప్రభూ,

నేను రెండుమూడు విషయములుమాత్రమే యడుగనెంచితిని. భూమండలమునందు పాశ్చాత్యభాగమున కొలదికాలముక్రిం దట ప్రజలల్లకల్లోలమైరని తెలియుచున్నది. అదియునుంగాక,

మ॥ బలగర్వంబున*"నెపోలియన్" మిగులదంభప్రజ్ఞలంజేసి యీ
యిల నేకంబుగ నేలగావలచి దండెత్తంగ నే గెల్చెనే?
తలక్రిందై పడిపోవడే?♦"ఖయిజ" రేధైర్యంబునన్ నేడిటుల్
దలపెట్టెన్ భువినాక్రమించుకొనన్? కర్తవ్యంబుశీఘ్రంబుగా
దెలుపన్ వేడెదమయ్య, దుండగముధాత్రిన్ సాగుచున్నాళ్ళికన్॥

మరియొక్క విషయ మేమనగా, హూణపరిపాలనమునందున్న

ఐర్లాండు దేశము,—

శా॥ హాహాహారిగ యేండ్లనుండి యిలనెన్నోరీతులన్ ఘోరపో
పోరాటంబొనరించుచున్నయది, యే మోక్షంబుపొందంగలే
దారా! యెంతటి దుస్థితిన్ దనరునో ఐర్లాండు, అం దెప్పుడో
ర్తారావంబులు మారుమ్రోగెడును, కర్తవ్యంబునూహించుమీ॥

దేవా, ఈ రెండువిషయములకు తామేమి సెలవిచ్చెదరో విన కుతూహలులమై యున్నాము.

* నెపోలియన్ 18వ శతాబ్దములో ఫ్రాన్సుదేశపు చక్రవర్తి.

♦ మొన్నటి ఐరోపా యుద్ధముగావించి నీజర్మనీచక్రవర్తి.

దేవు॥ పుత్రులారా, క్రైస్తవుడు సవ్యమైన ప్రశ్నలడిగియుండెను. భూలోకమున రాక్షసులను వేధించిన ఆశాపాశమింకను పూర్తిగా తెగియుండలేదు. అందువలన దౌర్జన్యపథముద్రొక్కిన నెపోలియన్ వలెనే ఖైజరుగూడ స్వయంకృతాపరాధమునకు పూర్తిగా శిక్షింపబడెనుగాన యిక నావిషయములో విచారింపదగినది లేదు.

ఐర్లాండుదేశము దుస్థితికి పాలయి గుందుచున్నమాట వాస్తవము హూణరాజ్యము బలిష్ఠమయి యున్నను, నానాటికి ధర్మమును మరుచుచున్నది. త్వరలో ఆంగ్లేయులు తమతప్పు తాము తెలిసికొని వర్తించెదరేమోయని చూచుచున్నాను. ఇకముందు భువిలో నుద్భవించబోవు నవతారమున ఈవిషయము చక్కజేసెదను.

ఈవిషయములింతటితో ముగిసినవి. తరువాత మహమ్మదుమూర్తి తన ప్రశ్నంబుల నడుగునని వేడుచున్నాను.

మహ॥ అల్లా,

మ॥ ఇలలో క్రైస్తవ భూమిమధ్యమున తుర్కీదేశమన్ పేరుతో
గలదొంటిన్ తురకల్ వసించుస్థలమై; కష్టంబుగా దోచు నే
డల పాశ్చాత్యులు కొందరాతురకరాజ్యధ్వంసమున్ జేయగా
దలపన్; సర్వమతంబులైక్యమున భేదంబుల్ నశింపంగ, వ
ర్థిలసేయన్ మనధర్మమానుగద,తండ్రీ యూరకన్ జూతువే॥

తండ్రీ, మరలవినుము,

తే॥ గీ॥ అక్కట, యనాదినుండి మహమ్మదీయ
జాతియేలు తురుష్కరాజ్యంబునెల్ల;
నేడు పాశ్చాత్యులెల్లరు కూడివారి
రాజ్యమును నాశనంబొనర్పంగ,గుట్ర
నలుపుచున్నారు న్యాయమేదలచుమయ్య॥

దేవు॥ సభ్యులారా, ఈవిషయము చాలముఖ్యమైనది. ఈఅన్యాయము నడంచుటకు సత్వరము నేనొకదేశమునందవతరించి, ప్రపంచమంత నొకనూతన సాధనమార్గముజూపి ఆమార్గముననే తుర్కీరాజ్యంబునకు న్యాయముకలుగునట్లు జేయనున్నాడను. కావున యీవిషయమై చివరకు సంపూర్ణముగా తమకు తెలియ బరచెదను. ఈ అన్యాయమును శీఘ్రకాలములో సవరింతునని రూఢిగాదెలుపగలను. కావున యిప్పటికీవిషయమును ముగించి, తరువాత వరుసగా నారశింహమూర్తియును, బుద్ధదేవుడును, మత్స్యావతారుడును తమ తమ ప్రశ్నంబులడిగెదరని వేడుచున్నాను.

నార॥ శ్రీమహావిష్ణూ, జగద్రక్షకా,

సే॥ గీ॥ విష్ణువు, జగన్నియంత, యీ విశ్వభర్త
గలడనెడుమాట మరచిరి కలియుగమున;
నాస్తికమతంబు ప్రజలుననంగదోచు;
ధర్మశాస్త్రమును పునరుద్ధరణ సలుప
వలయునోయేమొ యెంచుమోస్వామి, వేగ॥

బుద్ధ॥ దేవా,

తే॥ గీ॥ కలియుగంబున ఏపాపకర్మమొకొ్కా!
మరచిరి యహింస పరమధర్మంబటంచు,
మూఢమతులయి రణరంగములనుజేరి
వేనవేల్ ప్రాణముల గొల్లబెట్టుచుండి;
రిట్లు వర్తింప కారణమేమొజెపుమ॥

మత్స్య॥ మహాత్మా నేనొక్కటడుగ నెంచితిని.

తే॥ గీ॥ జీవహింసయె పరమనిషేధమందు
నోరులేని జంతువుజంప ఘోరకృత్య
మగును; జనులీహితంబు నెరుగక నంధ

కారబంధురమునబడి గ్రాలుచుండి
రేమికతమయ్య దెలుపుమో స్వామిమాకు॥

దేవు॥

పుత్రులారా, మీరుభూలోకవిషయములను చక్కగా గ్రహించి ప్రశ్నించియుంటిరి. ప్రపంచమునందు కాలము గడచినకొలదిని ధర్మము మరువబడుచున్నది. పూర్వనిర్మితమగు కాలచక్రమెట్లు తిరుగవలయునో అట్లు దిరిగితీరవలయును. కాని ఒకప్పుడు కాలచక్రము దారితప్పుచుండును. ఆచక్రమును మరల సవ్యమైన దారిలో పెట్టుభారము మనయందున్నది. పూర్వము రాక్షసులు దేవునేచురచి, తమయిష్టానుసారము చెలరేగుచుండ వారలనక్కడంచి ప్రపంచమును చక్కబరచితిమి. ఇపుడు మరల అక్కడక్కడరాక్షసత్వమంకురించుచున్నది. ఈవిషయములో భారతదేశమునందు తిలకునైబుట్టి కొంతసవరించుచుంటిని. దైవభక్తియు, పూర్వాచారమునందభిమానమును, ధర్మవర్తనమును ఆదేశమునందు చాలవరకు మరల పునర్నిర్మితమైనవి. ఇకరానున్న అవతారమున ఈవిషయములన్నియు భారతదేశముననే గాక ప్రపంచమంతయును వ్యాపింపజేసెదను.

ఇంక, తరువాత శ్రీరాములవారును, కృష్ణభగవానులును, పరశురాముండును, తమతమ ప్రశ్నలడిగెదరని ప్రార్థించుచున్నాను.

శ్రీరా॥ తండ్రీ, నీదైవతాంశకుద్భవించిన మాకెల్లరకు నీతోపాటు సమాన హక్కులను గల్గించిన నీయుదారబుద్ధికెంతయు కృతజ్ఞులము. ఇట్లొనర్చుటలో నీయభిప్రాయము నిరంకుశాధికారము సాగింపరాదనిగదా. ఆకారణమునే ప్రపంచమంతకును ప్రతినిధులమైన మమ్మందరిని సృష్టించి ఈసభనుజేర్చితివని నమ్ముచున్నాను. అట్టితరి నాకొకశంక తోచుచున్నది. ఎద్దియనిన

తే॥ గీ॥ సత్యలోకాన గూడ ప్రజాప్రభుత్వ
మిటులనొనసాగుచుండగా పృథ్వియందు

హైందవులభూమిని నిరంకుశాధికార
మేల సాగించుచుంటివో యెఱుఁగజెపుమ॥

కృష్ణు॥ జనకా, నాకునుగూడ నట్టిశంక యేగలుగుచున్నది.

తే॥ మర్త్యలోకంబునకు శిరోమణిగ నెంచ
బడెడు భరతదేశంబున బానిసత్వ
మేల సాగెడును? ప్రభుత్వమేలువార
లెందుకిలధర్మమును వీడి ముందు వెనుక
గానక చరించుచుండిరో జ్ఞానమూర్తి?
విపులముగ మాకుదెల్పుమో విష్ణుమూర్తి॥

మరియు,

ఉ॥ పాపముమీరిపోయెను ప్రపంచమునందున; దైవభక్తియే
రూపముమాసిపోయె; నపరూపముదాల్చె పవిత్రవంత; మే
దాపునగానరాదిల స్వతంత్రసుఖంబను మాట, తండ్రి, యే
శాపమొగాని స్వేచ్ఛచెడి సౌఖ్యముబాసె; నదేమొ దెల్పవే॥

పరశు॥ తండ్రీ, ఈనాగంద్రగోడ్డలిప్రేటును ప్రపంచకము మరచినదని తోచుచున్నది. ఏలనిన

తే॥ గీ॥ ధారుణి నిరంకుశ ప్రభుత్వంబు సలుపు
నీతినియమంబు లెరుగని జాతినెల్ల
గండ్రగొడ్డలికిఁ బలిగానొనర్చి
తెంచు మరచి యెప్పటియట్లసంచరించు
చుండ్రి కారణంబేమియో తండ్రి చెపుమ॥

దేవు॥ తనయులారా, మీరుమువ్వురునుగూడ సరియైన ప్రశ్నలడిగితిరి, మీరుజెప్పిన విషయములన్నియు వాస్తవములే. భరతదేశమొక ప్పుడు ప్రపంచమునకెల్ల నగ్రగణ్యమై, ముఖ్యముగా నాకతిప్రి యమైనభూమిగానుండెడిది. ఇప్పుడు కాలికర్మవశంబున జిక్కి ఇంచుక తలవాల్చియున్నది. నేనును ఈవిషయములో శ్రద్ధదీసి

కొనుచునే యుంటిని. నేనిదినరకు జేసినదియునికముందు జేయ నెంచినదియు మీకుదెల్పుటకు పూర్వము, భారతమాత మనకు పంపుకొనిన ప్రార్థనాపూర్వకవిన్నపము లనేకములున్నవి గాన వానినన్నిటిని చక్కగా విచారించుటకై నాదేవిని మనసమక్షము నకు రప్పించినబాగుండునని నేనూహించెదను. కావునమీరందర నుమతించినచో త్వరితముగ నామె నిటకు రప్పించెదను,
(సభలో,"అవశ్యము, అవశ్యము," కరతాళధ్వనులు.)
(దేవుడు విభూతి మంత్రింపగా భరతమాత ప్రవేశము.)

భ॥ మా॥ మత్తకోకిల.

శ్రీరమేశ్వర, సర్వవేళల నేతునీపదసేవనీ
ఘోరమగునాదీనచరితము కొంచమైన దలంచుమీ
మీరెదార్భాగ్యంబు భువిలో మించిపోయెనధర్మముల్
క్రూరమగు ప్రభుసాంప్రదాయము కోలుకొననియదేరినిఁ.

శా॥ శ్రీరామా సుగుణాభిరామ నృహరీ శ్రీలోలభక్తామణీ
కారుణ్యామృతక్షీరధీ సురవరా కాకాసురారీ హరీ
శౌరీ దానవవైరి భూసుతపతీ స్వామీ ముకుందా భవత్
కారుణ్యామృతబిందువుల్ చిలికి నన్ గావంగప్రార్థించెదన్॥
నాపై పరిపూర్ణకటాక్షమున నన్నిట్లు నీసన్నిధికిరప్పించినకారణం బేమియో సెలవిండు.

దేవు॥ నీసచ్చరిత్రమునకెంతయు మెచ్చితిమి. నీవుపంపినవిన్నపములను చూచితిమి. నీవిషయమున నీవుదెల్పినదంతయు సత్యమే. ఐన నీచరితమంతయును తేట తెల్లమగునట్లు వీరందరియెదుట మరల నొక్కసారి విన్నవించుము.

భా॥మా॥ చిత్తము, సర్వమయా! నీ వెరుగనిదేమున్నది.

ఉ॥ వందలయేండ్లనుండియును భారతపుత్రులు దాస్యవృత్తిలో
గుందుచునున్నవారు, గనుగొంటివె నాతనువెల్ల దుఃఖముఁ

బొందికృశించిపోయె; సుఖముఁగాని యెన్నిదినంబులయ్యెనో
వందనమయ్యా నాసుతుల బాధలుజూడగ లేను, బ్రోవవే ॥

దేవా, నాచరితము నీ వెరుగనిదిగాదు:

సీ॥ ప్రహ్లాదనారద భక్తాగ్రగణ్యుల
వ్యాసవాల్మీకాది పరమమునుల
వీరాంజనేయుండు భీష్మభీమార్జున
రాధేయుడాదిగా యోధజనుల,
నలహరిశ్చంద్రులు అలరామకృష్ణులు
ధర్మనందనుడాది ధరణిపతుల,
సావిత్రి పాంచాలి చంద్రమతీసీత
లలయరుంధతి దమయంతిమొదలు

గీ॥ గాగలపతివ్రతా రత్నగణము, పిదప
చంద్రగుప్తుడశోకాది సత్సుతులను
నేటితిలకుగాంధులబోలు మేటిసుతుల
బడసినది నాదు వజ్రగర్భంబు, నేడు
దీనతఁగుందు టెట్టులో దేవ, జెపుమ ॥

దేవా॥

తే॥ గీ॥ నాసుతులలోన ధీరులనంగబరగు
జనులపంజాబుసుతుల నాకనులయెదుట
జంపి రక్తప్రవాహముల్ నింపునపుడు
నాబ్రతుకు పాడుగాను మౌనంబుదాల్చి
నిలచియూరక చూచుచుంటినిమహాత్మ,
అశ్రుకణముల తడియింకె నారలేదు
బ్రతికియుంటిని జీవచ్ఛవంబనగుచు
నెందుకీపాడుబ్రతు కింక నేమిసేతు! ॥

మరియు,

తే॥ గీ॥ అకట, నాదుగారాబుమహమ్మదీయ
సుతులకిక్కట్లు సంభవించుతరి యేమి
సేయలేక యనాథనై చింతమునిగి
గుండె నొకరాయిగా జేసికొని తపించు
చున్నయీపాడు బ్రతుకింక నెన్నినాళు
లనుభవింపగగలనయ్య యనఘమూర్తి॥

మహావిష్ణూ, నాదీనచరితము రోళ్లరోకళ్ళచాటిననుతనివితీరదు. సర్వమును దెలిసిన మహాత్ముడవు నీకింక నెక్కువగాజెప్ప నక్కర లేదు. తోటివారల చిన్నతనమునొందుచు నిట్లధోగతి పాలై పడియుండమనెదవో, లేక ముక్తిగలిగించెదవో సర్వమయా, సత్వరము సెలవిమ్ము.

దేవు॥ అమ్మా, నీవృత్తాంతమంతయును దెలిసినది. నీవింక చింత నొందతగదు. కాలకర్మవశంబున నీకిట్టి దుస్థితి సంభవించినది. త్వరలో నీయిక్కట్లీడేరును. నీ కోర్కెఫలంబులభించును. నీతనయులు స్వేచ్ఛగాంతురు. నీవు సుఖింతువు. నీవిక సత్వరముపోయి నీ పుత్రుల నరసికొమ్ము.

భా॥మా॥ మహాప్రభో, నీకరుణారసంబు నాపై వెదజల్లి నన్ను కృతార్థురాలను జేసితివి. నేనిక సెలవుగైకొనెద.

(నిష్క్రమించును.)

దేవు॥ సభ్యులారా,

భరతదేవిగావించిన విన్నపము మీరెల్లరు వినియేయున్నారు. ఈ విషయమున నేనుచేయనెంచినది తెల్పెదను. పిమ్మట మీ యభిప్రాయమును దెలుప వేడెదను.

గీ॥ కలియుగంబున లోకచక్రంబు నొక్క
ధర్మమార్గాన నడుప, స్వతంత్ర సుఖము
పృథ్వివెలయంగ జనుల జీవింపజేయ,
కొన్నియుపకారములు బాల్చ నెన్నుకొంటి;

తిలకునైనాడ గాంధి గాదలంచుచుంటి
మీ మతంబేమి దెలుపుడో మిత్రులార॥

రా॥ మహాత్మా,

చ॥ జనకుడ వీవు మాకు వరుసన్ దమరేపని జేయనెంతురా
పనివల దందుమే? ప్రజలె బాధ్యతదాల్చు ప్రభుత్వమాట మా
మనవిని మీరు కోరుటయు మాహృదయంబుల మీకుదెల్పుటొ
ప్పను? జరిగింపుమయ్య తమబుద్ధి క్రమంబున లోకరాజ్యమున్॥

అంతియే గాక మీరుచేయదలంచిన పనికన్న వేరొకటి కనుపించుటలేదు. మీరు సెలవిచ్చినట్లు తిలకుమూర్తి యవతారమును చాలించినతరి, గాంధిరూపమున తమరు లోకసంస్కరణ మొనర్చుటయే యుక్తమని తోచుచున్నది.

కృ॥ తండ్రీ, నేనును మీతో యేకీభవించుచున్నాను.

తే॥ బ్రహ్మ విష్ణు మహేశ్వరత్రయమునీవె
యై, జగచ్ఛాసన సభ కధ్యక్షుడవయి
ఘన జగచ్చక్రమును దాల్చు ఘనుడవీవు
సకల కార్యక్రమంబును జరుపుమీవె॥

తాము సెలవిచ్చినట్లొనరించుటయే కర్తవ్యమని నా అభిప్రాయము. ఐనను దేవా తిలకుమూర్తివై నీ విదివరకు నిర్వర్తించిన కార్యము లెవ్వియో, యిక గాంధివై చేయనెంచిన కార్యము లెవ్వియో ఒకసారి సెలవిండు.

దేవు॥ పుత్రులారా,

ఇంతకుమునుపే బుద్ధదేవుడు చెప్పినట్లు కలియుగంబునఅహింసా పరమోధర్మః అనుమాట మరచిరి. అధర్మమును లోకమంతటను వ్యాపింపజేయుటయును, ఆధర్మానుసారము వర్తించుటకు మూలాధారమగు ఆత్మశక్తిని నెలకొల్పుటయును గాంధిస్వరూపమున నేను జేయనెంచుచున్నాను. ఈ నూతన మార్గముననే ఇది

వరకు మన క్రీస్తుప్రభుడును మహమ్మదును. పేర్కొనినట్టి ఐర్లాండు దేశమును, తుర్కీదేశమును ముఖ్యముగా భరత దేశమును ముక్తిగాంచనున్నవి.

కావున:—

మ॥ వరమంత్రం బఖిల ప్రజాహితము శ్రీప్రహ్లాద మౌనీంద్రు ధ
ర్మరహస్యంబు జగత్పవిత్రమగు సూత్రం బా అహింసామృతం
పు రుచిన్ జూపగ; నాత్మనిగ్రహమిలన్ బోధింప; దౌర్జన్యమున్
మరువన్ జేయగ, గాంధినై భరత భూమధ్యంబునన్ బుట్టెదన్॥

అనగా ప్రపంచమునందు జీవహింసయు దౌర్జన్యవర్తనమును పూర్తిగా నశించియుండలేదు. అందువలననే జర్మనీయందు "కైజ"రట్టి ఆశాపాత్రుడయ్యె. ఇంక సర్వవిధములయిన దౌర్జన్యమును రూపుమాపి, సకల సాధకమైన శాంతిమార్గమున లోకమంతయు నడుచునట్లు జేయవలయును.

మహ॥ అల్లా

లోకమునందు దుర్మార్గమును రూపుమాపుటకును గర్వమడగించుటకును; శాంతిమార్గముపయోగపడునా? అట్టిశాంతము సర్వమును సాధింపగలదా? ఇదివరకు నీవే ప్రపంచమున అనేకసారులు వీరరూపముదాల్చి పాపమును నశింపజేయలేదా? ఈ విషయములు దెలియవేడెదను.

దేవు॥ పుత్రకా, నీవు చెప్పినది సత్యమే. అయినను అవసరావసరములనుబట్టి మనము వర్తించుచుందుము. ప్రపంచము దౌర్జన్యమార్గమున నడచినడచి విసుకుజెందినది. ప్రాణములను కొల్లబెట్టుట, యుద్ధములను జేయుట మొదలగునవి దురాగతములు. మనమే శాంతిమార్గము నవలంబించినగాని ప్రజలు మనలను జూచివర్తింపజాలరు. అదియునుగాక దౌర్జన్యమును జూపిన పూర్వాత్ములు లేమి సాధించగలిగిరి?

సీ॥ దౌర్జన్యమునుజూపి ధర్మంబు మరచిన
రావణాసురు డేమిరాల్చుకొనియె,
దౌర్జన్యమూని బల దర్పంబు జూపిన
కౌరవేయుల బలంబౌరలేదె,
దౌర్జన్యమున ధురంధరుడైన నరకాసు
రుని మదం బుర్వికి గ్రుంగలేదె,
దౌర్జన్య పథమున ధైర్యంబు జూపి హి
రణ్యకసిపుడుర్వ్యోరాలలేదె,
గీ॥ వరుస రాక్షసు లొక్కొక్కరరుగలేదె
యమపురమునకు దౌర్జన్యమాచరించి;
ఇంక భువిలోన దౌర్జన్యమేటికయ్య
శాంతి మతె మెల్లసాధింపఁజాలదొక్కొ॥

కావున శాంతిమార్గమే సర్వసాధకమగు మార్గమని లోకమంతటను చాటించుటయే గాంధిరూపమున నేను జేయదలంచినపని. మీరెల్ల రంగీకరించుచో, కర్తవ్యమునకు గడంగెదను.

కృ॥ దేవా తమరు సెలవిచ్చిన విషయములన్నియు మాకమిత సంతోషమును గలిగించినవి. మీరు చెప్పినట్లొనర్చుటయే కర్తవ్యమని గట్టిగ జెప్పుచు, నామిత్రులందరును గూడ నిందు కంగీకరింతురని ప్రార్థించుచున్నాను.

("సర్వజనాంగీకారము" కరతాళధ్వనులు)

దేవు॥ తమరెల్ల రంగీకరించితిరి గావున, నేటికీ సభ నింతటితో విరమించి సత్వరముబోయి తిలకమూర్తియవతారమును చాలించి గాంధిమహాత్మునకు మదీయాంశనొసగి సందేశమును బోధించి, వెంటనేవచ్చి మరల సభను గావించెదను. ఆ సభయందు తిలకమూర్తికి సభ్యత్వము నిచ్చి మనలో చేర్చుకొనవలసియుండును. ఈనాటి కీసభను ముగించుచున్నాను.

(శ్రీమద్రమారమణ గోవిందోహరి)

(కరతాళధ్వనులు)

నవయుగారంభము.

ద్వితీయాంకము.

1టవ రంగము. ప్రవేశము:-దాస్యమూర్తి

దా॥ అట్టే ఆలోచించినకొద్దీ ప్రపంచకం వ్యవహారమేమి బాగుండలేదు. లోకములో హద్దు అదుపూ ఒకటి వుండాలనా, లేనే లేదా? ఎవడి యిష్టమువచ్చినట్లు వాడుపోతే జగత్తు నడిచేదెట్లాగంట. స్వేచ్ఛ స్వతంత్రము మాయిష్టము. ఎక్కడచూచినా ఇవేమాటలు. ఇదేమి ఆశ్చర్యమోగాని దేశానికి ఒకరాజు ప్రభువు, అంటువుండాలనా ఎవడియిష్టము వాడిదేనా? కాస్తజర్మనీ రష్యా ఒక్కరవ్వ బాగున్నదంటే, ఆ దేశాల్లోగూడా రాజులను పీకిపారేశారు. ఇహ ఎవడికి వాడే ప్రభువా? ఇదేనా స్వతంత్రమంటే? బాగానే వున్నది? ప్రభువంటూ ఇవ్వాళనే పుట్టాడా? (ప్రక్కనుచూచి) ఓహో, ఈయనెవరు? స్వేచ్ఛారావుగారా! సరే నానోరు మూయిస్తాడీయన.

(ప్రవేశము స్వేచ్ఛారావు)

స్వే॥ ఏమండో, దాస్యమూర్తిగారు, ఏమిటి విశేషాలు. మీవృత్తి బాగా సాగుతుందా?

దా॥ ఏమివృత్తి సాగుతుందండీ, వీళ్లదుంపతెంపుకొని ఈకూలీలతో బాధపడలేకుండా ఉన్నాము. మాటమాట్లాడితే సమ్మెకట్టతామంటారు.

స్వే॥ ఏమీ, వాళ్ళజీతాలు మీరుసరిగా యివ్వటంలేదు.

దా॥ ఇవ్వకేమండి. ఎంతయిస్తుంటేయేమి. వారిక్కూ స్వతంత్రం స్వేచ్ఛగావలెటా.

స్వే॥ దాంట్లో తప్పేమున్నది. మీపనిమీరు చేయించుకోండి. వాళ్ళ

డబ్బు వాళ్ళకు పారేయ్యండీ మీకు కూలిచేస్తున్నారని మీ జీతగాండ్రనుగా చూస్తే వాళ్ళూరుకుంటారా?

దా॥ మాడబ్బుతింటూ మాకుజీతగాండ్రు కారండీ?

స్వే॥ బాగుంది కష్టము చేస్తారు డబ్బు తీసుకుంటారు. అంతేగాని మీదాశ్యము చేస్తారా వాళ్ళు? మనము స్వరాజ్యము కావలె నని కోరటంలే. అట్లాగే వాళ్ళకు స్వేచ్ఛగా వుండవలెనని కోరిక. కాలప్రవాహమట్లావుంటే మీరాపుతారా, నే నాపుతానా.

దా॥ సరే, స్వేచ్ఛారావుగారూ, 'స్వరాజ్యం' 'స్వరాజ్యం' అంటారు, తాతలనాడు దండ్రులనాడు లేని స్వరాజ్యం ఇవ్వాళరమ్మంటే వస్తుందా?

స్వే॥ అయితే, అట్లాగని యెల్లకాలం బానిసలుగా నుండమంటారా?

దా॥ ఏమీ! ఉంటే, మనతాతలు లేరా? తండ్రులు లేరా? ఇవ్వాళ మనకే వచ్చి పడ్డదా ఈదాశ్యం.

స్వే॥ భేష్. బాగావుందండి. మీవంటివారుంటేగాని దేశముబాగుపడదు. అయితే నిన్నమొన్నటి మీ తండ్రులను తాతలను తీసికోకపోతే హాయిగా వేలకువేల యేండ్లు స్వేచ్ఛగా యేకచ్ఛత్రాది పత్యమువహించి రాజ్యముచేసిన చంద్రగుప్తుడు, అశోకుడు, ఇంకా పూర్వమున సత్యహరిశ్చంద్రుడు, రాములవారు అటువంటి వాళ్ళమోస్తరుగా వుందామనుకో రాదటయ్యా.

దా॥ సరే, ఇవ్వాళమనమనుకుంటే అవుతాముటలెండి. ఇక్కడికి యిన్నేళ్ళపట్టీచేస్తుంటే అయిందా, ఇకకాపోతున్నదా, ఏదీలేదు

స్వే॥ దానికేమిలెండి, సాధ్యమయినన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నాము. ఎప్పటికి రావాల్నో అప్పటికి వస్తుంది. రాదని కూర్చుంటేవస్తుందా?

దా॥ చాల్ లేవయ్యా, ఈపిచ్చినమ్మకాలకేమి దుంపతెంచేటట్లు

ప్రపంచకాన్నంత వూపిపారేసిన జర్మనీ వాడికి గతిలేకపోయినదిగాని, ఇక మన మా ఇంగ్లీషు వారిని ......బాగానే వున్నదిలెండి.

స్వే॥ దానికేమిలెండి బలవంతమైన సర్పము చలిచీమచేతజిక్కి చావదె సుమతీ అన్నారు. ఆదేశాలన్ని వేరు. మనదేశంవేర్వు. మనము మనమహమ్మదీయులు మనమంతా ఐకమత్యముతోఉంటే. మనమాట ప్రభుత్వమువారు విని తీరాలసిందే

దా॥ అవునులెండి, ఈ కండ్లతోటే చూస్తుంటాం లెండి.

స్వే॥ సరేగాని మీకు మొన్నేదో దివానాసాహెబో, రాయిసాహెబో ఏదోయిచ్చారంటారు నిజమేనా?

దే॥ ఏమిటోలెండి. అదెంత కష్టపడితే వచ్చింది. పదివేలు పాడుచేస్తే అదివచ్చింది. ఊరికేవచ్చిందనుకోన్నారూ?

స్వే॥ అయితే దానివల్ల మీకేమయినా లాభంగా వుందా?

దా॥ ఎట్లాగయినా నయమే లెండి. ఇప్పుడు కాస్తయెక్కడికిపోయినా కుర్చీ, గిర్చీ, యియ్యడం సోడా గీడాయియ్యడం వక్కరవ్వ గౌరవం లేదండీ ?

స్వే॥ (తనలో) ఈయనఘట్టు 'దాసోహం' బాబూ అని పలికే బాపతు,' ఈయనతో మాట్లాడి ప్రయోజనం లేదు. ఆవ్యామోహం ఇంకావగలలేదు ఈయనకు.

(ప్రే) సరేలెండి. మీరేదోపనిమీద పోతున్నట్టున్నారు. నేను సెలవు పుచ్చుకుంటాను.

దా॥ ఎక్కడికో దయచేస్తున్నారే ?

స్వే॥ ఎక్కడికి లేదండి, తిలక్ మహారాజుగారికి చాలా జబ్బుగా నున్నదని పేపర్లోవచ్చింది ఇవ్వాళ యెట్లావుందో చూదామని (రీడింగు రూము) పఠనాలయమునకు పోవుచున్నాను.

దా॥ అట్లాగా, మన గవర్నరు గారికి గూడ ఏదో సుస్తీగావుందని

నిన్నమెయిలులోవ్రాశారు. ఇవ్వాళమళ్ళీఎట్లావుందో యేమో?

స్వే॥ (తనలో) ఛీ! ఇక ఈయనతో మాట్లాడడం బుద్ధితక్కువ. నేను పోతానండి. (నిష్క్రమించును)

దా॥ సరే నేనూ పోతా, ఇవ్వాళ కలెక్టరుగారియింట్లో విందూ. ఎట్లాగైన ఆదర్శావేరులెండి.

(నిష్క్రమించును.)

రెండవ రంగము.

తిలక్ మరణము.

భారతమాత కేల్కారు: వైద్యుడు రామచంద్రతిలక్ (తిలక్ మహారాజు కొడుకు) (తిలకు శయ్యపయి వ్యాధిగ్రస్తుడై పరుండుట.)
శయ్యపై భగవద్గీత – బొంబాయినగరము–సర్దార్ గృహము.
(శయ్యపైభారతమాత–రామచంద్రతిలకు వేచియుందురు).
(ఇచ్చట భ॥ మా॥ ఇతరులకు గానరాదు).

వై (పరీక్షచేసి) హృదయకోశము బలహీనముగనున్నను నిన్నటికన్న నేడు కొంచెము సుగుణముగా నున్నది.

కే॥ అయ్యా సుగుణముగానున్నదను నపుడెల్లను కొంచెము సంతసముగా దోచినను, మీరేగినపిదప భయముగానుండును. మాకు ధైర్యముచెప్పి, మావిషయములో మీరు కొంచెము శ్రమ దీసికొనవలయును, మాకు ధైర్యముచెప్పవలెను.

రా॥ తి॥ వైద్యుడుగారూ మాతండ్రిగారికి యెలావున్నది ? మీరు ఉన్నదియున్నట్లు దెలుపవలె సుమండీ.

వై॥ మీరు నన్నింతగా నడుగవలెనా? మూడుగంటలు ఈమందు వాడండి, తరువాత నేను మరలవచ్చి చూచెదను. తిలక్ మహారాజుగారి విషయములో మీరునాకు చెప్పనక్కరలేదు. ఆయన లోకమాన్యుడును లోకబాంధవుడునుగూడనై యున్నాడు. ఆయనకేమియు భయములేదు——పోయివచ్చెద.

(నిష్క్రమించును.)

భా॥ మా॥ వైద్యులిట్లే చెప్పుదురు. నాకుమట్టుకు నేడేమియో అయోమయముగా నున్నది. మనస్సు పరిపరివిధముల బోవుచున్నది. ఈదినముమాత్రము నాసుతుని విడిచిపోక ఇచ్చటనే కనిపెట్టుకొని పరమేశ్వరుని ప్రార్థించుచుండెదను.

తిలక్॥ మిత్రమా గాంధిసోదరునికొరకు కబురంపితిరా?

కే॥ పంపితిమి, బహుశావచ్చుచుండవలెను. (రా॥ తి॥ వైపుజూచి) పుత్రకా ఔషధము నీయుము,

రా॥ తండ్రిగారూ, కొంచెము లేచికూర్చుందురా! మందుపుచ్చుకొందురుగాని——

(కేల్కారు సాయముజేయగా తిలక్ లేచి కూర్చుండును)

(రా॥ తిలకు మందునీయగా ప్రక్కకుతిరిగి చూచి)

తి॥ పుత్రికా, ఈమందు నాకేటికి? హరినామస్మరణకు మించినఔషధము కలదా! కావున హరినామస్మరణ చేయుదము (అని భగవద్గీత తీసికొనును).

రా॥ తి॥ తండ్రిగారూ! గాంధిగారు వచ్చుచున్నారు. (తిలకు తిరిగి ప్రక్కకుచూచి పరికించును).

(ప్రవేశము గాంధి: నమస్కారముచేసి నిలువబడును).

తిలక్॥ గాంధిసోదరా (అనిబిలిచి, చేతులుజాపగా నిరువురును కౌగలించుకొని కన్నీళ్ళుకార్చుచుండెను),

[తిలకు గాంధికేనులపయి రాయగా]

గాం॥ ధన్యోస్మి ధన్యోస్మి.

తిలకు॥ గాంధిసోదరా!

సీ॥ పసిబాలనెంతో సంతసమొప్ప బెంచిన

యట్టి"కాంగ్రెసు"నుగాపాడుమయ్య

పలుభేదముల హైందవులు చీలిపోకుండ
సంఘైక్యమును సల్పసాగుమయ్య
తనయులపై నాశలనునిల్పి పరితపిం
చెడుమాతృభూమికి స్వేచ్ఛగనుమ
పిన్నవారికట్టులెన్ని యోగలుగును
నేర్పుతోదరివారి జేర్పుమయ్య
చేయగల్గిన పనులెల్ల జేసినాడ
కాలమింతట సరిపోయె చాలెనాకు,
భారమంతయు నీపైన బడియెనింక
హైందవుల ముక్తిమార్గంబు నరయుమయ్య॥

మరియు నావచనంబులుగా అస్మద్ భారతసోదరులకు విన్న
వించుము.

మ॥ ఘనకల్లోల విపత్సముద్రముల లోకంబెల్ల నల్లాడగా
మనుజాధీశుల గూల్చి భూప్రజల సామ్రాజ్యంబులన్ నిల్పిభూ
జనముల్ ప్రాణములన్ త్యజించియును, స్వేచ్ఛావృత్తినాశించు ని
ద్దినముల్ మీకులభించె నీభరతధాత్రీ నామమున్ నిల్పుడీ॥
మరియు

మ॥ కడచెన్ బాల్యము భూచరిత్రమున యుక్తంబో వయస్సిద్ధిపై
బడె హిందూ భువిభారమంత; నటుపై ప్రాప్తించె కష్టంబు లె
వ్వెడ విశ్రాంతియె లేదు——దేశమును మీ రేరీతి సేవింతురో
బడుగుంబీదల, సజ్జనావళుల గాపాడంగ ధర్మంబు తో
డ్పడి వ్యాపారములెల్ల వృద్ధిగన ద్రవ్యంబీయ కర్తవ్య; మె
న్నడు స్వాతంత్ర్యముగల్గునాయనుచు ధ్యానంబెప్డు సేయన్ వలెన్
కడుహీనస్థితినున్న సంఘమున సంస్కారంబు గావించి, యే
ర్పడ సేయన్ వలె సోదరత్వమును, మీస్వాంతంబులన్ దెంచుడీ॥

(గాంధిని విడిచి, కొంచెమాగి)

యదా యదాహి ధర్మస్య; గ్లానిర్భవతి భారత

అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం॥

(అనిమూర్ఛిల్లును.)

భా॥మా॥ పుత్రికా, పుత్రికా, (అనిపిలిచి) నీకీవేదాంత మెక్కడినుంచి
వచ్చినది?——నాకేమియు తోచుటలేదు.——

కెల్కారు॥ సేవకా వైద్యుని తక్షణము గొనిరమ్ము. అయాసముచే
నలసినట్లున్నది.

గాం॥ మిత్రములారా, భయముజెందకుడు. సర్వమును దైవాధీనముగ
దా. మనము ధైర్యము వహించవలెను.

(బయటికివచ్చి తనలో)

ఆహా, యేమి యీ అవతారపూరుషుని మహిమా విశేషము.
ఈయన నాకొసంగిన సందేశమును లోకమునకు వెల్లడించెడు
భాగ్యము నాయది కదా. హా! తిలక్ మహారాజా! నేటితో నీ
దివ్యావతారము చాలించెదవా! నీ పవిత్రస్వరూపమును
చూచుభాగ్యము కలియుగమున కిక నబ్బదుకదా! అవతార
పూరుషుడవంటినా? అప్రనందసత్యమేమున్నది. రామావతారము
నకు నీవెందును తీసిపోవు. ఎట్టులనిన:——

తే॥గీ॥ కలియుగంబున యోగరక్షకుడవగుచు,
సవతితల్లి 'బ్రిటీషురాజ్' తనయుడవయి,
భారతవికాస లక్ష్మికి భర్తవగుచు,
హైందవ స్వరాజ్యమున కడ్డమైనజలధి
దాటవారధి గట్టిన మేటివగుచు,
క్రూరరావణ* "బ్యూరాక్రసీ" మారుడవయి,
కలియుగపు రాముడవనంగ వెలసితయ్య;
భరతునకు నేడు మాలవ్య బదులుగాగ♦

---

* దుష్టప్రభుత్వసర్గము

♦ లక్నోనగరమున జరిగిన కాంగ్రెసు సభకు తిలకుమహారాజును అధ్యక్షునిగా నెన్నుకొనిరి. కాని కారణాంతరమున వారు ఇంగ్లాండునకు వెళ్ళియుండుటచే వారిపటమును అధ్యక్షకపీఠమునసుంచి మాలవ్యాగారి ద్వారా పనిజరిగించిరి,

నీదు పదపద్మములను 'కాంగ్రెసు'ననిల్పి
రాజ్యమేలిరి, అన్నిటరామునకును
నీవు సరిపోయెనయ్య మాలోకమాన్య
రామురీతిని చిరకీర్తిరాముడవిక
శాంతినీయాత్మ కనిశంబు శాంతి శాంతి॥

మహాత్మా నేనిక సెలవు గైకొనియెద. ఇదియే నాకడసారి వందనము.

(నిష్క్రమించును.)

భా॥మా॥ అయ్యో, దైవమా! నాకేమియు తోచుటలేదు. మనస్సుపరిపరి విధముల పోవుచున్నది. (విభ్రాంతిజెంది) అదుగో అదుగో ఇంకేమున్నది. కొంపమునిగిపోయినది.

(ఇచ్చట విష్ణువు భ॥మాత ఇతరులకు గానరారు,)

మ॥ ఇదుగో ఎవ్వడో చక్రధారుడయి రానేవచ్చె: (పరికించిచూచి)
నమ్మయ్యయిా! తడు శ్రీవిష్ణువుగాగ దోచెడును; హాతంద్రీజగ
ద్రక్షకా! కొడుకీరీతి మహాసముద్రమున నీకాగోరంగ విచ్చేసితో!
కడుపారకగని నట్టి నాసుతుని రక్షాదక్ష రక్షింపవే॥

అక్కటా. నాపైపైకి వచ్చుచున్నాడు. ఆహా! ఎంతలో మాయమై పోయినాడు. ఎచ్చటను గానరాడే.

అయ్యయ్యో! నాకువిభ్రాంతి దోచుచున్నది. మనస్సు నెంతయణచుకొన్నను అణగియుండుటలేదు. ఈదినము దుర్దినముగా తోచుచున్నది, ఇంకేమిచేయుదును. శ్రీ మహావిష్ణువు దర్శనమిచ్చెనుగదా. ఆయననే ధ్యానము చేసెదను. నా మొరాలకించి నన్ను రక్షించిన కారుణ్యమూర్తి నేను రక్షించకపోవునా. (శయ్యనుండి విష్ణువు పోవుచుండును) (ఈరంగమునకు మొదటనే, విష్ణువు పాత్రను తిలకు శయ్యకు వెనుక సభ్యులకు కనపడకుండ నుంచవలెను. ఈసమయమున ఆతడులేచిబయల్వెడలును)

భా॥మా॥ అయ్యో. అదుగో, అదుగో, పోవుచున్నాడు. ఇంకేమున్నది నాలోకమాన్యుని తీసికొని పోవుచున్నాడు.

(అని వెంటబడును.)

(దేవుడు వెనుకకు తిరిగిచూడగా)

శా॥ అయ్యా, అప్పుడవంచు నెంచితిని న్యాయంబౌనె నాపుత్రు ని
ట్లయ్యో! దీసుకపోవుచుంటివి, మహాత్మా, పుత్రదానంబు నా
కియ్యంగావలెనయ్య, యింతకఠినంబేలా కృపామూర్తి? లే
దయ్యా జాలియొకించుకేని? విడుమయ్యా లోకమాన్యున్ సుతున్॥

విష్ణు॥ దేవీ, నీవుకోరిన వరంబులన్నియు నిదివరకే యిచ్చితిని. ఇంకేమైన కావలసిన కోరుకొనుము.

భా॥మా॥

మ॥ ననుపిల్పించివరంబులిచ్చిన జగన్నాథా, మదీయాత్మజున్
గొనిపోవన్ దగునయ్య! న్యాయమగునా! క్రూరత్వమానాపయిన్
గనుమోదేన ననున్ దయామతిని, లోకత్రాణ, నాజ్యేష్టపు
త్రుని నాకిమ్మిక, యేవరంబులను సంతోషింప వేయేటికిన్॥

విష్ణు॥

శా॥ అమ్మాదుఃఖమదేల? జ్యేష్టసుతుడేనా నీకుదిక్కింక లే
రమ్మా ముప్పదిమూడుకోట్ల సుతులాహ్లాదంబుగా నీ పదా
బ్జమ్ములన్ బట్టి నిరంతరంబు నినుపూజల్ సేయు లోటుండ బో
దమ్మా, పుత్రకులిందరుండగను; దుఃఖంబేల సైరింపుమా!

భా॥మా॥ మహావిష్ణూ,

చ॥ తిలకు సుతుండుగాకత్తు జగతీజనులందరికెత్తునాకు, కో
ర్కెలకిరువైనమావి భువికిన్ గరువైపడిపోవ దుఃఖమె
ట్లుల మరువంగనోపుదు? నెటుల్ భరియింతు? పరాత్పరుండె తా
గలిగె మదీయభాగ్యమున, గాక మరొక్కడు వీనిబోలగా
నిలజనియించెనేమును? యికెన్నటికేనియు గల్గనేర్చునే?॥

కావున దేవా, నీవన్ని చెప్పినను నాతృప్తిలేదు. నాతింకేమి

ర్తిని నాకిచ్చిన వేయివరములిచ్చినట్లు. పుత్రభిక్ష పెట్టుము,

విష్ణు॥

ఉ॥ భారతమాత, నీసుకృతభాగ్యవశంబునజేసి నీదు బం
గారమువంటి గర్భమునగల్గె మహాత్ముడు లోకమాన్యుడై
పేరుగణించె, పృథ్విఁ నెరవేర్చె నతండొనరించు ధర్మముల్
జేరె మదీయసన్నిధికి, చింతిలు టేటికి స్వేచ్ఛబొమ్మికన్

(విష్ణుపోవుచు-భరతమాత వెంటనరుగగా మరల వెనుకకు తిరిగి)

దేవి నీవేల నాతోడఁగూడ వచ్చెదవు?

గీ॥ అనవసరదుఃఖమేల? నీయాత్మజుడిల
వీడగాలేదు భువిలోనె వెలయుచుండె;
పుత్రశోకంబుమాని పవిత్రవంతు
డౌ మహాత్మ నీసుతువేగ నరసికొమ్మ॥

(అని నిష్క్రమించును) (అదృశ్యుడగును.)

భ॥మా॥ ధన్యోస్మి ధన్యోస్మి(పరుగిడిపుత్రునికై నలుదిశలపరికించిగానక)

గీ॥ ఏడి! సుతుడుర్వి గలడని యేగె; కొడుకు
గానరాడేమి పాపిష్టికనులకింక!
మాయమాటల శ్రీవిష్ణుమాయ జేసి
సుతుని గొనిపోయె రాయినై చూచుచుండ;
హా! తిలక్ పుత్రకా పోతివయ్య నాదు
గర్భమున చిచ్చుబెట్టి లోకంబువీడి॥

మ॥ అకటా పుత్రకు డింతలో నెటుల మాయంబయ్యెనో! దాసుతుం
డికనాకెన్నడు గానరాడుగద, హా! ఇంకేమిసేతున్ మహా
త్మకుడంచాహరినమ్మి వేడుకొన నాతండీ వరంబొక్కటీ
యక, పుత్రుంగొని పోయెనేనిటుల దుఃఖాంభోనిధిన్ మున్గగా॥

హా పుత్రా, పుత్రా, లోకమాన్యా బాలగంగాధరా!

(అనుచు మూర్ఛిల్లును.)

(ప్రవేశము గాంధి.)

గాంధి॥

మ॥ అకటా; జ్యేష్ఠసుతుండు పోయెనని తానల్లాడియల్లాడి భూ
మికి ద్రెళ్ళెన్ గడుతన్మయత్వమున; నీమెన్ లేపుచో దుఃఖమా
పుకొనన్ జాలదు పుత్రదేహమును గొంపోవంగ, నీలోపుగా
సకలంబున్ ముగియించివచ్చి జననీ సంతాపమున్ దీర్చెదన్

ఆహా, పుత్రశోకమునంబడి తనయొడలు తానెరుంగక తపించి తపించి అలసి మూర్ఛిల్లినది. ఈమె నోదార్చు టెట్లు? ఇప్పుడు పలుకునట్లులేదు. దుఃఖించి దుఃఖించి, నిద్రించుచున్నది. పోనీ! ఇదియు కొంత మేలునకే. ఈమె మేల్గాంచులోపల లోకమాన్యుని శరీరమహోత్సవమును ముగించకున్న నామె కనులతో నదియెల్లయు జూచి భరింపజాలదు. కావున సత్వర మాపనిని నెరవేర్చు ప్రయత్నముల జేసెదను.

(అందరిని సమీపించును.)

కేల్కారు॥ అక్కటకటా, నేటితో భారతీయ తేజోభాను డస్తంగతుం డయ్యె. ప్రపంచమంతయు నంధకార బంధురంబయ్యె.

ఉ॥ మిత్రమ యింతలో నిటుల మేదిని వీడెదవంచెరుంగ మీ
ధాత్రిశరీరముల్ క్షణముదప్పిన పిమ్మట నేరివోగదా!
పుత్రులపై నపేక్షయును మోహముపై నడియాసయున్ సదా
శత్రువులందు వైరమును చాలగనొందెద మేమిటోగదా!

చ॥ చని, యెటనుంటివొక్క! అలశాస్త్రముజెప్పెడు రీతి స్వర్గమున్
గనియట స్వేచ్ఛనుంటివొకొ! కాక ప్రపంచమునందెయుంటివో!
మనముననుండు ప్రేమమున మాహృదయంబుల జొచ్చి యుంటివో!
గనగ నశక్యమెందునిను గన్పడుమోసఖ, స్వప్నమందికన్॥

రా॥ తి॥ హా తండ్రీ, ఒక్కసారియైనను బలుకవా? మాగతియేమిచేసితివి. జనకా, నీపుత్రులమగు మమ్మొకరినేగాక నీ ప్రియసోదరులగు ముప్పదిమూడుకోట్ల భారతీయులనుకూడ విడనాడి పోవుచుంటి విగదా! ఇంకనీ. పవిత్రనామమునకు కళంకము తేకుండ మెలగు

ఘోరము మాయందున్నది. ఆహా, జనకా

గీ॥ చిన్ననాటనుండి చేతులారగ బెంచి
నేడొక్క క్షణములోన నుర్వివీడి
బంధువులకు మిత్రబృందంబునకు నెల్ల
కనులుమూసిపోతె గానబడవు॥

(ప్రవేశము) షౌకతాలీ- కపర్ది.

కపర్ది॥ ఆహా, నా ప్రాణమిత్రుడు, మా కల్పవృక్షము, మా లోకమాన్యుడు పడిపోయెను గదా!

మ॥ అకటా, కర్ణకఠోరమెట్టి చెడువార్తన్ వింటిమీనాడు; నీ
వాకనాడేనియు నిట్టులౌదువని, అయ్యో! యెంచగాలేదు, నా
కిక లోకంబె మునింగిపోయినటు లయ్యెన్ బాపురే! దైవ మిం
తకు పాలైన మరేమిసేయుదుము చింతల్ మున్గి యెట్లోర్తుమో?

షౌక॥ అకటా; మిత్రమా, భారతదేశమున కంతయు జీకటికల్గించి పోతివికదా! జాతిమతభేదంబులు లేకుండ సర్వప్రాణికోటిని సమత్వమున జూచు నీవంటి మహాపురుషులు లభించు భాగ్యము మాకింక కల్గునా- మేము మహమ్మదీయులమైనను, మాయందరకు ప్రియ సోదరుడవుగానున్న నీవంటి యుదారస్వభావుడింకెందు లభించును. అల్లా హెూ అక్బర్ కటకటా, మాగతి——

గాంధి॥ (సమీపించి) మిత్రులారా ఏమియీ పిచ్చితనము.

ఉ॥ ఏడువనేటికయ్య జగమెల్లను బ్రోచుచు ప్రాణికోటిగా
పాడెడు విశ్వమూర్తి మనపై పరిపూర్ణ దయామతిన్ తిలక్
రేడుగ పుట్టి యాతడొనరింపంగవచ్చిన దెల్లజేసి యీ
నా డవతారమాపి జనినాడు విచారమికేల మానుడీ॥

మరియు,

గీ॥ దుఃఖసమయంబుగా నెంచ దోషమిపుడు,
మరణరంగంబుగాదిది ధరణివీడి
లోకమాన్య తిలక్ సత్యలోకమునను

జేరి విష్ణుతో నైక్యంబుజెందు నేడు
భరతభువిలోన శ్రావణ బహుళవిదియ
పండుగదినంబు హైందవ ప్రజలకెల్ల
లెండిక మహోత్సవము సేయ రండు వేగ ॥

యీ సమయంబున జాతిమతభేదములవిడిచి యెల్లరమును గలసి యా దైవతాంశు నూరేగించి సక్రమముగ నుత్తరక్రియల గావించుదమురండు.

(అందరును మోసికొనిపోవ సిద్ధముగనుండ) లజపతిరాయి దుఃఖముతో ప్రవేశించును).

లజ॥ ఆహా, తిలక్ మహారాజా.

గీ॥ అస్తమించితివయ్య యోహా యనఘమూర్తి,
వీడిపోయితె మమ్ము మా వేల్పుటయ్య,
కానరావుగదయ్య మా కనులకింక,
లోకమాన్య, పోయితె స్వర్గలోకమునకు॥

సీ॥ అమరలోకాధిపత్యము వహించుట కెవ్వ
రాహ్వానమింతలో నంపిరయ్య,
ఇహలోకయాత్ర చాలింపగా నిన్నంత
విసికించి విసికించి వేచిరెవరు
హైందవుల్ పడుచున్న యగచాట్ల మొరవెట్ట
శ్రీవిష్ణుకడకు వేంచేసితయ్య,
తిలకావతారంబు నిలసమాప్తము జేసి
కలికివై బుట్టంగ కాంక్షటయ్య,

గీ॥ జ్యేష్ఠపుత్రుడ వీవిట్లు జేతువనుచు
స్వప్నమందైన నమ్మని శాంతమాత
ఘోషమితిమీరి కుప్పలు గూలిపోయె
భారతంబింక నేరీతి బ్రతుకగలదో॥

తే॥ గీ॥ ఆశలన్నింటినీమీద నాపియుంచి
కలికియవతారమండ్రదే తిలకటంచు
నమ్మియున్నట్టి భ్రాతృ గణంబునెల్ల
నస్తమింప జేసితివె నీవస్తమించి॥

తే॥ గీ॥ అస్తమించితి వంటినా! ఔర! నీవ
అస్తమించుట! సూర్యచంద్రాదులెలమి
వెలయునందాక జగములు నిలచుదాక
జలనిధులు మలమలనింకు క్షణముదాక
ముప్పదియు మూడుకోట్ల హిందువులహృదయ
పుటములం దస్తమింతువే పుణ్యమూర్తి ॥

శా॥ నీవున్నావన హైందవాళి కిలలో నిర్భీతి; నీవుండమా
భావంబందొక చెప్పలేని దృఢ మెవ్వండేని నీపాదసం
సేవంజేసిన పుణ్యపూర్ణుడగు స్వామీ లోకమాన్యా భవద్
యావజ్జీవము ధారపోసితివి మాయదృష్ట మెట్లున్నదో॥

తే॥ గీ॥ గంగయే భారతమునకు కాంతియండ్రు
గంగయే పావనంబు లోకములకెల్ల
అద్దియే హైందవుల శోభ కాయు వట్టి
గంగగానిపోతె బాలగంగాధరయ్య॥

తే॥ గీ॥ జగములన్ని హరించు ధీశాలివగుట
ప్రాణికోటి లయమొనర్చు బంటవగుట,
పక్షపాతంబు నీపైనఁ బడునటంచు
నీకునీవె హరించు కొంటివి గదయ్య
బాలగంగాదరయ్య, ఈశ్వర, మహాత్మ ॥

భారతీయ సోదర సోదరీ మణులారా !

నేడొక మహాకల్పవృక్షము గూలి పోయినది. ఎక్కడికేగిన నీ పవిత్రివంతునివాసన సొకగనే వాతావరణంబెల్ల "తిలక్ మహారాజుకు జేయ్" అను జయధ్వనుల మ్రోగుచుండెడిది, ఆమహా

రాజు నేడు మననందరిని వీడి స్వర్గలోకమున కరిగెను. ఈ లోకమాన్యుని చరిత్ర మాబాలగోపాలముగా దెలిసియేయున్నది. గావున నేను మరల జెప్పనావశ్యకము లేదు. ఈమహాత్ముడు భారతభువిలో నుద్భవించిన దాది నేటివరకును అతనిరక్తబిందువులు ధారపోసి దేశముకై పాటుపడెను. ఆరువత్సరముల ప్రవాసము జేసి, శ్రీకృష్ణుని గీతారహస్యంబు మరల నుర్వి వ్యాపింప జేసెను. అట్టిభగవానుడు, అట్టి గంగాధరుడు, అట్టి లోకమాన్యుడు, అట్టి తిలక్ మహారాజు——నేడు శ్రీవిష్ణుతో నైక్యమందెను. ఈ మహాదినము ఈ శ్రావణబహుళ విదియ యుగయుగంబులకు భారత దేశమునందెల్లెడలను మహా పర్వాడి దినంబుగా నెంచ బడును గాత! ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః'

(గాంధి, షౌకతాలీ ఒకవైపును, కేల్కారు కపర్దీలు మరిఒకవైపుకుబట్టి పుష్పవాహనము నెత్తుకొని జేయ్ శబ్దములురేగ నూరేగింతురు.)

(తెరపడును.)

నవయుగారంభము.

తృతీయాంకము.

[1వ రంగము] (లోకమాన్యుని స్వర్గారోహణ.)

(సభ్యులందరు వేచియుందురు)

(ప్రవేశము దేవుడు తిలకుతో)

(సభలో కరతాళధ్వనులు.)

(దేవుడు అధ్యక్షక పీఠమధిష్టించి)

దే॥ సభ్యులారా, ఇదే తిలకుమూర్తి భూలోకమున నవతారమును చాలించి మనలో జేరవచ్చెను. మనమాతనికి స్వాగతమిచ్చి యతని స్థానమున నతనిని నిలుపవలెను. (సభ్యులు తిలక్ మహారాజుకుజెయ్ అని కరతాళములు)

తిలక్ పుత్రకా. నీవింక నీస్థానముననధిష్టించి భూలోకమున నీవొనర్చిన కార్యములన్నిటిని సవిస్తరముగా దెలుపుము, [తిలకు (కరతాళములు రేగ) ఆతనిస్థానమును జేరి]

తిల॥ శ్రీమహావిష్ణు, సోదరులారా, నాయందనుగ్రహముంచి నన్ను మీలో జేర్చికొనినందుకు మీకెంతయు కృతజ్ఞుడను. మిత్రులారా, నాచేనుద్దేశింపబడిన కార్యంబులన్నియు నెరవేర్చి మీ సన్నిధి కరుదెంచితిని.

సీ॥ భరతదేశస్థితి ధరనెల్ల మ్రోగంగ
సర్వవిధంబుల చాటినాడ
జనులెల్ల స్వాతంత్ర్యమనుమాట మరువగా
తిరిగి వారికి స్పృహదెచ్చినాడ
కర్మయోగమె గీత గరపు ధర్మంబని
జనులలో కడసారిచాటినాడ

పూర్వ మతాచారములు మాసిపోకుండ
స్వాభిమానము పెంచజాలినాడ

గీ॥ దైవభక్తి నణగనీక ధాత్రినిల్పి
ధైర్య సాహసముల పటుత్వంబు దెలిపి
ఐకమత్యప్రభావంబు నరయజేసి
నాదు విధి నేను నెరవేర్చినాడ తండ్రి॥

మరియు,

గీ॥ మీరిడిన యాజ్ఞచొప్పున మేదినీభ
రంబుగాంధి సోదరుని శిరంబుపైన
మోపి కర్తవ్యమతనికి బోధజేసి
చేరవచ్చితి మీపాద సేవకిటకు॥

దేవు॥ మేలు పుత్రకా, మేలు. నీవు నెరవేర్చవలసిన కార్యములన్నిటిని చక్కగా నెరవేర్చితివి. నీవిక

తే॥ గీ॥ లోకపాలనా కార్యములోన నాకు
సాయమొనరింపగ మదంశ సంభవులగు
వీరితో సమంబుగ నన్ను జేరి యింక
నీసభాకార్యముల నిర్వహింపుమయ్య॥

ఇంకమీద లోకరాజ్యములో మాతోపాటు సమానహక్కులను గలిగి, ఈ సర్వశాసన సభాసభ్యత్వము నంగీకరింపుము.

తి॥ దేవా నీయుదారబుద్ధికెంతయు కృతజ్ఞుడను.

(అని తన ఆసనమునధిష్టించును)

(జయధ్వనులు)

కృష్ణ॥ దేవా భరతదేశమున నుద్భవించిన గాంధి యవతారు నీయుగారంభ సమయమున నిటకురప్పించి దీవెనలిచ్చియంపిన బాగుండునని నాకుతోచుచున్నది. అదియునుగాక ఆమహాత్ముని దివ్య స్వరూపమును జూడనభిలాషగానున్నది.

దేవు॥ అట్లయిన పుత్రులారా, ఇదేగాంధిమహాత్ము నిటకురప్పించెదను.

(దేవుడు విఘ్నాది మంత్రింపగా గాంధిప్రవేశము.)

గాం॥

గేయము.

పరాత్పరుండవు వరాలకొండవు ధరాధినాయక శ్రీహరీ
మురారి శ్రీధవ సురాధిపతి మామొరాల కించెదు దైవమా
తరంబెలోకపుభరంబుదాల్పగ మరొక్కరేరిక స్వామిరో
పరాకుసేయక బిఱాన మము కనికరాన చూడుము తండ్రిరో॥

దేవా,భవద్దర్శన మొసంగిన మీయుదారబుద్ధికి నేనెంతయు కృతజ్ఞుడను. నన్నురప్పించిన కారణంబేమియో సెలవిండు?

దేవు॥ పుత్రా, లోకభారమును వహించబోవుచున్న నీకు మూదీవెనలొసంగి, పంపుటకై పిల్పించితిమి. సభ్యులారా ఇదుగో మీసోదరునికి మీయభీష్టము లెఱింగించి త్వరలో పంపుడు.

కృ॥

ఉ॥ సోదర,శాంతమూర్తి, నినుజూడగనే స్ఫురియించుచుండెడిన్
నీదు పవిత్రభావములు, నీకరుణామృత ముర్విజల్లి య
యత్యాదరమొప్ప భూజనుల నందరి జూడుము. భూభరంబునీ
మీదబడెన్ భరింపుమిక మేలగు, దిగ్విజయంబు గల్గెడున్॥

మిత్రమా నీకొక్క మనవిజేసెదను.

మ॥ ఒకపాంచాలికి మానభంగముననే నోర్వంగలేకన్ దురా
త్మకులౌ కౌరవులందరిన్ వరుసగా దండించితిన్ జూచితే
యొకపాంచాలిని గాక నేడకట యెన్నో వేల పాంచాలులన్
సకలంబౌ నగచాట్లబెట్టి, రెటులన్ న్యాయంబుగల్గింతువో!

మహ॥ మిత్రమా నేనొక్క మనవి జేయుచున్నాను.

తే॥గీ॥ జాతి మతభేదములు లేవుజగతినీకు
మా మహమ్మదీయ మతావమానమకట

సలుప నెంచిరి పాశ్చాత్య జనులునేడు
వారియగచాట్ల నెటులైన బాపుమయ్య॥
తుర్కిరాజ్యమును గాపాడి మామతమును పృథ్వినిలుపు
ప్రయత్నములుచేతువని నిన్ను ప్రార్థించుచున్నాను.

క్రైస్తు॥ సోదరా, నామనవి యొక్కటిగలదు.

తే॥ పశ్చిమ ప్రపంచమందున ప్రబలుచున్న
దకట హంకార; మెంతయుననగలేదు
స్వాభిలాష; ఆశాపిశాచంబు వారి
నింక వదలంగలేదు; నీవెటులనైన
వారలను సంస్కరింపంగ వలయువయ్య॥

దేవు॥ తనయా, నీ మిత్రులందరు నీకిడిన సందేశంబును గమనించి భూలోకమున నీకర్తవ్యమును నెరవేర్చుటకిక శీఘ్రముగ బోవలయును, కావున

మ॥ తనయా, గాంధిమహాత్మ, మీభరత మాతన్ వేగమోదార్పగా
జనుమీ, జ్యేష్ఠసుతుండు లేనికొరతన్ సాంతంబుగాదీర్చి, భూ
జనముల్ నీకయి వేచియుండి రతియాశన్ వేగమేవారలన్
గనుమీ సాదరమొప్ప; పిమ్మటను నీకర్తవ్యమున్ సేయుమీ॥

నీవిక త్వరితముగబోయి పుత్ర శోకంబున నల్లాడుచున్న భారతమాతను గని సుఖము గూర్చుము.

గాం॥ తండ్రీ, సోదరులారా,

ఉ॥ ధన్యుడ నైతినయ్య తమదర్శన భాగ్యముగల్గెనేడునా
పుణ్యవశంబునన్, త్వరగబోయి యొనర్చెద మీయనుజ్ఞ, లిం
కన్యము లేదు సేయ; నెటులైనను భారతమాతృదేశపుం
దైన్యముబాపి, స్వేచ్ఛనిడి ధాత్రినధర్మ మడంచి వచ్చెదన్॥

కావున నేను సెలవు గైకొనెద.

దేవు॥ మంచిది. నీకు జయమగుగాక,

(అందరు గాంధిమహాత్మకుజెయ్ అందురు).

(గాంధినిష్క్రమించును).

సభ్యులారా విషయములన్నియు ముగియుటచే ఈనాటికీసభ నింతటితో ముగించుచున్నాను.

(అందరు: జెయ్ శ్రీమద్రమారణగోవిందోహరి).

(తెరపడును.)

రెండవరంగము.

(ప్రవేశము స్వేచ్ఛారావు వార్తాపత్రికతో)

స్వే॥ అక్కటక్కటా-ఎట్టిదుర్వార్త-ఎట్టిదుర్వార్త! ఈరోజులేచినవేళ పాపిష్టివేళ- ఆహా! ఇంకేమున్నది. అవతారముపడిపోయింది- ఏదిఎట్లాగున్నా తిలక్ మహారాజువున్నాడూ అంటే ఎక్కడలేని ధైర్యం-బలం: మహారాజంటే ఆయనే మహారాజు, ఆ రాజకళ ఆగాంభీర్యము-ఆతేజస్సు-ఆధైర్యం-ఆహాహా! పద్నాల్గు జన్మాలెత్తినా మళ్లీచూస్తామా! ఎట్టిమహాపురుషుడు పడిపోయినాడు!

ఇది ఇలావుండగా, పైపెచ్చు గాంధిగారు శుభమాఅని నూతనోద్యమము మొదలపెట్టడం-ఈరోజుననే యీమహాపురుషుడు పడిపోవడం—దేశానికిమళ్ళీఏదో అనర్థకం చుట్టుకొన్నది ఇదియంతా మితవాదులకు, దేశద్రోహులకు మరీకాస్తఅలుసు. బిసెంటమ్మగారికి రేపటినుంచి మొదటిలోనే హంసపాదగా అపశకునం గలిగిందని గాంధిగారి మీాదికి దండెత్తుతుంది. ఏమిచేస్తాం-సర్వముదైవాధీనముగదా!

(తిరిగి వార్తాపత్రికను చూచును)

(ప్రవేశము అరవిందస్వాములవారు).

అర॥ ఎవరో దారినిపోతూ అనుకుంటున్నారు. ఇటువంటివి దాగుట ఈయనెవ్వరో వార్తాపత్రికను చూచుచున్నారు. (సమీాపించి) అయ్యా తామెవరు?

స్వే॥ (తలయెత్తి) అయ్యా, ఇంకేమున్నది స్వాములవారూ, తిలకుమూర్తి పడిపోయినాడు.

అర॥ కృష్ణా, కృష్ణా. నిజమేనా? [పైకిచూచి (తనలో) అవును జరుగవలసినదే]

ప్ర॥ ఎవరునాయినా నువ్వు? (తేరిపారజూచి) స్వేచ్ఛారావువేనా. అయితే నిశ్చయమైనవార్తేనా?

స్వే॥ ఇటువంటివి, వాటిదుంపతెగ అబద్ధాలవుతివి? అంత భాగ్యము పట్టితే ఇంకా లేనిదేమున్నది.

అర॥ ఎప్పుడు—నిన్ననని వ్రాసినారా?

స్వే॥ అవునండి.

అర॥ ఆహా, మహాపురుషుడు—నిన్నటిదినము మనకంతాపుణ్యదినము:

స్వే॥ ఏమిపుణ్యము—మన దురదృష్టమే మన పుణ్యము.

అర॥ మన దురదృష్టానికి మిత మెక్కడిది లెండి. మహాపురుషుడు విష్ణువుని జేరినదినము మనకందరికి మహాపరవడిదినము. దైవసంకల్పము చక్కగావుంటే అటువంటి మహాత్ముడు మళ్ళీరానే వస్తాడు.

స్వే॥ అయ్యా మీారంత ధైర్యముగా కనబడుతున్నారు. నాకుపుట్టుకు ప్రాణములు కొట్టుకులాడుతున్నవి. అయితే, స్వాములవారూ. మీాకన్నీ ముందే తెలుస్తవిగదా, ఇకమనదేశముగతి యేమిగావాలీ?

అర॥ దేశానికేమండీ, పరశురాములవారు అవతారములో నుండగానే రాములవారు పుట్టియున్నట్లు మళ్ళీ మహాత్ముడు పుట్టియున్నాడు. ఆమహానుభావుడలా అవతారం చాలించి మరల ఇలాప్రవేశించినాడు.

స్వే॥ ఎవరు! మీారనటం గాంధిమహాత్ముడేనా? అలా అయితే శుభమా అని ఆయన నూతనోద్యమ మారంభించటంతోటే ఇలాజరగటమేమి? నిన్ననేగాంధిగారు ఖిలాఫతు దినముగా ఏర్పరచడం ఆరోజుననే లోకమాన్యుని మరణం—ఇది అశుభంగాదండీ?

అర॥ ఓసీ చాదస్తుడా! మర్త్యలోక సంచారం చాలించి విష్ణుతో నైక్యమగుట అపశకునమా? ఎవరా అనే అప్రాశ్చకులు? ఇది భారతదేశమున కంతా మహాసంతోషసమయము. మహానుభావుడు తానొనరించు ధర్మమును ముగించి అంతర్ధానము కావడం వెంటనే మహాత్మునిలో ఆదైవతాంశ ప్రవేశించడం నవయుగమారంభము కావడం—ఇదంతా దైవసంకల్పం.

స్వే॥ అయితే, మరణకాలమందు గాంధి మహాత్ముడు లోకమాన్యుని దైవతాంశను కాస్తాలాగివేసినాడని వ్రాసినారను కొంటున్నారు. అది నిజమేనా! నేనింకాయేదో వ్రాసినారనుకొంటున్నాను.

అర॥ అయ్యయ్యో, పరమవాస్తవము అందులో. ఎంతమాత్రం అబద్ధంలేదు.

స్వే॥ అయితే ఇక నిన్నటినుంచి నవయుగారంభం అంటారుమీరు? మహాత్మాగాంధిగారు నాయకుడై మననందరిని నడుపుతాడంటారూ మీరు?

అర॥ ఆహా, నిస్సందేహముగా నిన్నటినుంచి అసలు ప్రపంచక తత్వమే మారిపోయింది, అదియొక యుగం, ఇదియొక యుగం, అని చెప్పవలసినదే; అసలు తత్వమే మారటంచేత అ అవతారం చాలించి ఈ యవతారం దాల్చవలసిన అవుసరం గలిగినది. ఇక ప్రపంచకపు నడకే మారిపోవును.

స్వే॥ అయితే గాంధిగారి దారి పెడదారిగా గనపడుతున్న దేమండీ.

అర॥ అదే పొరపాటు. ఆపెడదారిగా గనబడేదేసవ్యమైనదారి. గాంధి మహాత్ముని మార్గమున దేశము సత్వరము ముక్తిగాంచనున్నది. అది ముమ్మాటికి నిశ్చయం.

స్వే॥ అనాగా, గాంధిగారు అంతమహాత్ముడా. ఆయనను గురించి వినడమేగాని, ఎప్పుడు ఆమహాత్ముని దర్శించు భాగ్యము లభించియుండలేదు. వారు దక్షిణ ఆఫ్రికాలోను, చాంపరాణ్; మొదలగు చోట్లను మహాఅద్భుతంగా పనిచేస్తున్నాడని విని ఆనందించటమేగాని, స్వయముగా ఎప్పుడు దర్శించలేదు. తమరు చూచినారా?

అర॥ ఆహా. నేనిదివరకే దర్శించితిని.

స్వే॥ ఏదేది, ఒక్కసారి ఆయనను గూర్చిన విశేషము సెలవియ్యండి. వినియైనా ఆనందిస్తాను.

అర॥

బేహాగ్ రాగం ఆదితాళం (జగదీశమాయలను మోస్తరు.)

ఎవ్వరికి తరంబౌను మనగాంధి మానిమహి
మం బెన్నుటకు నిల, నెవ్వరి॥
శాంతమునకునిల్లు–స్వాతంత్ర్యమున వెల్గు
సంతోషముగూర్చు జ్ఞానంబు గలిగించు, నెవ్వరి॥
ఆయన వాక్శుచ్ఛమాత్రముననే జరుగు
హైందవ మందేపనుల్
కలియుగం బందవతారుడేయనగ సార్థకము; శ్రీవిష్ణు
స్వరూపుడౌ మహాత్మాగాంధిని వర్ణించుటకునిల,
ఎవ్వరికి తరంబౌనా॥

మరియు

ఉ॥ గాంధి మహాత్ముడిక్కలియుగాన దురంతము రూపుమాపి, మూఢాంధులమేలు కొల్పుచు దురాత్ముల చెండుచు, భారతీయమాతకాధర లేవనెత్తి నవతారముదాల్చెను, వేయియేల, గాఢాంధము బాపివెల్గునిదు హైందవ పుత్రుల కార్య జాతికిన్॥

స్వే॥ ఆహాహా! శ్రవణానందముగా గాంధిమహాత్ముని చరిత్రమువినిపించితిరి. ఆమహాపురుషుని దర్శనముచేయని బ్రతుకేందుకు. సత్వరమే ప్రయాణమయిపోయి, అమహాత్ముని పాదసేవ కొన్నినాళ్ళుచేయుచుందును.

అర॥ మంచిది. ఏమది! ఎచ్చటనో ఆర్తనాదము వినవచ్చుచున్నది. (పైకిచూచి యోచించి) ఓహో, భరతమాత జ్యేష్ఠసుతునికై దుఃఖించుచున్నట్లున్నది. అందువలన భరతభూమినందెల్లడలను ఆర్తారవములు వినవచ్చుచున్నవి. ఇంకను గాంధిమహోదయానంతరం ఆమెను దర్శించి, సంతృప్తిపరచినట్లు గనబడదు. అందువలననే ఆమె యింకను దుఃఖించుచున్నది.

స్వే॥ అయితే, పూర్వపుగాంధికి, ఇకముందు గాంధికి భేదముండునా యేమి?

అర॥ అవును. ఆయన మహాపురుషుడై జన్మించియున్నను, ఆయనలో దైవతాంశప్రవేశించినది యిప్పుడే అనగా ఆయనలో మహోదయం అయినది. అందువలన పూర్వమునకు ఇప్పటికిని చాలా భేదముండకతప్పదు. మనమిక త్వరితము పోవుదమురమ్ము. ఇక ముందు గడియగూడ వ్యర్థముసేయకూడదు.

స్వే॥ ఆహాహా! దైవచిత్రమేమండీ:

(అని ఇరువురును నిష్క్రమింతురు.)

(శివ రంగము)

(భరతమాత మూర్ఛపడి యుండును.)

(మూర్ఛనుండి కలవరపడిలేచి)

భ॥మా॥ పుత్రికా, పుత్రికా, లోకమాన్యా,
అయ్యో! ఇంకెక్కడిలోకమాన్యుడు

(అని నలుదిక్కులు పరికించి.)

మ॥ కలయో, నిక్కమొ, మహాపురుషు డొక్కండాప్తుడై వచ్చిదుః
ఖిలకమ్మా హరినీసుతుగ్ మరల నీకేయిచ్చెనం చాదరం
బలరగ్ బల్కి యదృశ్యుడయ్యె; నవుడత్యాశామతిగ్ లేచి నే
నలుదిక్కుల్ పరికించిచూచితిని గానగ్ రాడె పుత్రుండెటన్॥

అక్కటా, ఏమి యీమాయ? పుత్రా పుత్రా అని స్మరించు

చున్న నామనస్సే యిట్టి యూహలకు కారణంబయి యుండవచ్చును.

(ప్రవేశము గాంధి)

భ॥మా॥ ఆహా, అదుగో పుత్రుడు—(గాంధియే తిలకని భ్రమపడును)

(అని లేచి యురికి)

శా॥ రారాముద్దుకుమార, నాయనుగు పుత్రా, లోకమాన్యా వడిగ్
రారా, నావ్రతముల్ ఫలించినవి, జన్మంబింక ధన్యంబు; నా
యారాటంబడగించినాడవిక నేత్రానందమయ్యెన్ సుతా
జేరగ్ వచ్చి ముదంబుగూర్పగదరా, శ్రీబాలగంగాధరా॥

(అనికౌగలించుకొనును)

గాంధి॥ (తనలో) పుత్రశోకముచే తన్మయత్వమునుజెందిన యీమెకు స్మృతి తప్పిపోయి, భ్రమపడుచున్నది. ఈమెనోదార్పవెట్లోగదా!

(ప్రకాశముగా)

చ॥ భ్రమపడబోకుమమ్మరో, నరాలసుతుండు తిలక్ మహామహుం
డమరపురంబుజేరె, భవదాత్మజులందు నొకండ, గాంధి నా
మము ప్రియ మారబెట్టితివి మాతరొ నాకు, విషాదపూర్ణసాం
ద్రము భవదీయ స్వాంతమయి నన్ను గనంగనెలోకమాన్యుడగ్
భ్రమగలిగించెనీకు; మరువన్ గదెబిడ్డలజూచి దుఃఖముల్॥

భ॥ మా॥ (నవ్వుచు)

గీ॥ ఔర, ఇదినీ పునర్జన్మ మగుటజేసి,
బాలగంగాధర, మరల బాలుడవయి
హాస్యమునకు నన్నాడించి యడలగొట్ట
జూచుచున్నావులే, జ్యేష్ఠ సుతుడవీవు
తిలకమూర్తివనుచు నాకు దెలియదొక్కొ॥

గాం॥ (తనలో) (ఈమెకింకను స్మృతి తెలిసినదిగాదు)

(ప్రకాశముగా) తల్లీ! నీజ్యేష్టసుతుడును మాప్రియసోదరుండు
ను, అగు లోకమాన్యుడు విష్ణుతో నైక్యముజెందినాడు.
అతజెట్టిమహిమాన్వితుడో, నీకెట్టి ప్రియతనూజుడో నేనెరుంగక
పోలేదు. నీదుఃఖమునకు మేరలేదనిగూడ నేనెరుంగుదును.
ఐన సర్వమును దైవాధీనముగదాయనియెంచి, దుఃఖమాపుకొని
మాకందరకి ధైర్యము చెప్పవలసినదానవు నీవే యిట్లుదుఃఖిం
చుట పాడిగాదు. నీ పుత్రులతో నొకడనైనగాంధినని యిప్పటి
కైనను నీకు తెలిసియుండవచ్చును.
తల్లీ,

మ॥ కనినావెందరి పుత్రరత్నములనో, గాంచంగ లేదట్టినం
దన మాణిక్యము; లోకమాన్యుడు జగత్ప్రఖ్యాతవీరుండు ధా
రుణి సామాన్యజనంబుతో సరిగ మర్త్యుండై మనన్ నేర్చునే
యని శ్రీవిష్ణువు వెంటదీసికొని యత్యాహ్లాద మొప్పంగనే
గెను; దుఃఖించుటికేటికమ్మ సుతుముక్తిన్ జూచిహర్షింపకన్॥

భ॥మా॥ ఏమిది, నాకెల్లయు నయోమయ మగుచున్నది. ఏమియీ దై
వమాయ! కాదు, కాదు, నేను పొరపడలేదు.

శా॥ ఏన్నేం జెప్పంగమ్మ నిన్ గనుంగొనగనే జ్యేష్టుండు గంగాధరున్
గన్నట్లున్నది, భేదమెంతయును గానన్ రాదు, యోజించిచూ
డన్ నాగాంధివిగూడనీవు యను గాఢంబైన విశ్వాసము
త్పన్నంబయ్యెను, దైవమాయయొ! విచిత్రంబో! మరేమానో! ని
న్నెన్నన్ నాప్రియపుత్రులిర్వురొకటై యీచిత్రరూపంబుగై
కొన్నట్లుండె, విచారమేటికిక కోర్కుల్ దీర్ప రారా సుతా॥

గాం॥ (తనలో)ఇదియుకొంత మేలునకే. ఈ రీతినైనను దుఃఖము మ
రచిన బాగుండును.

[ప్రకాశముగా]

శా॥ తల్లీ, జ్యేష్టసుతుండు పోయిన కొరంతన్ దీర్పలేకున్న, నీ
ముల్లోకంబుల నీ పవిత్ర చరణంబుల్ బట్టిధ్యానింతుమో

తల్లీ, లోపములుండనీయము, భవత్ స్వాంతంబు నిశ్చింతగా
నుల్లాసంబున నున్నచో నదియె మాకుత్సాహ మౌ నమ్ముమీ॥

భ॥ మా॥

మ॥ పరమానందము గల్గెనాకు, తనయా భానుండవైబుట్టితీ
ధరగాఢాంధమునన్ మునుంగుతఱి; నాదౌర్భాగ్యమేదారినో
పరుగెత్తెన్, శుభసూచకంబగుచు సర్వంబుర్విఁగాన్పించు, నే
డరుదెంచెన్ జయయంచు నూత్నయుగ మార్యావర్త దేశంబునన్॥

మ॥ తనయా కన్నులనిన్ గనుంగొనుట యాదైవప్రసాదంబు ద
క్కన్ణుమాత్రంబును వేఱుగాదు సుతువర్యా, నామహద్భాగ్యమెం
తని వర్ణించెద, నాదునోము ఫలమీనాడె లభించెన్ మహా
త్ముని శ్రీవిష్ణు స్మరింత మోతనయ చేతుల్ జోడ్చివే మ్రొక్కులన్॥

(ఇరువురుకలసి)

రాగం, కాఫీ - రూపకతాళం.

పర-మేశా_కల్కి_సురా-రావెమము గావంగా
భరత భువికి-వరములొసగ-భారమనకు-దేవ హరీ శ్రీ ॥పర॥
అందరమేకముగా-నర్చనలన్-సేయుచుండన్
వందనం బందవె యోస్వామిరో దా-స్యముపాలై
గుందెడుదీనుల-హైందవ పుత్రుల
నందరిబ్రోవుము శ్రీ కలికీ॥ పరమేశా॥

భ॥ మా॥ పుత్రా,

సీ॥ నీయుగారంభాన నిఖిలప్రపంచంబు
కలకల నవ్వ దిక్కులనుజూచు
నీమహోదయవేళ భూమండలంబెల్ల
నపరిమితానంద మందెగనుము
నీజయ ధ్వజ మిల నిల్వగానే జయ
ధ్వనులుర్వి పిక్కటిల్లినవి వినుము

నీ నామ మిలలో ధ్వనింపగానే యధ
ర్మము పారిపోయెనా మహిమ గనుమ
తే॥ దిక్కులే మారిపోయి దేదీప్యమాన
ముగ వెలయుచున్నవి, భరతపుత్రులెల్ల
ముదమునన్ నీదురాకకై యెదురుచూచు
చుండిరిక వారిక్షేమంబు చూడుమయ్య
జయము నీకు; శుభం బనిశంబుగలుగు॥

గాం॥

మ॥ జననీ ధన్యుడనైతి, దీవెన సహస్రంబుల్ ప్రసాదించిపా
వనుగా జేసితివమ్మ నన్నికభవత్ పాదార విందంబులే
ననిశంబున్ భజియించుచుండెదను నీయాజ్ఞన్ తలన్దాల్తు నే
వెనుదీయన్ భువి తల్ల క్రిందయిన నావిధ్యుక్తమున్ సేయగన్॥

భ॥మా॥ పుత్రా, శుభమాగాక, అదిగో నీసోదరులందరు నిను స్వాగత
మిచ్చుటకు వచ్చుచున్నారు.

(ప్రవేశము లజపతిరాయి, షౌకతాలి. పాల్)

అందరు॥ మాతా నమస్కారము (సాష్టాంగ నమస్కారమిడుదురు)
గాంధిసోదరా నమస్కారము.

భ॥మా॥ పుత్రులారా, మీకందరికిని శుభమేకదా ? మీక్షేమమున్దె
లిపి నన్నానందింపజేయుడు.

లజ॥

శా॥ అమ్మా జ్యేష్ఠుడు లోకమాన్యుడిల నన్యాయంబు పాల్జేసిలో
కమ్మున్ వీడెను స్వర్గయాత్రికయి! మాకర్మంబికెట్లున్నదో,
ఎమ్మాన్యుండిల బుట్టునో మరల! నేదెల్గానో! మాకింక స
ర్వమ్మున్ దెల్పి హితంబుగూర్తువని నిన్ ప్రార్థింతుమో తల్లిరో॥

భ॥మా॥

మ॥ సుతులారా, దిగులొందబోకుడిక జ్యేష్ఠుండుమర్త్యి లేడంచు, శ్రీ
పతినాపైపరి పూర్ణవత్సలతనీ ప్రహ్లాదతుల్యున్ ఘనున్

సుతుగా నిచ్చియు, లోకమాన్య మరువన్ బోధించితానేగె; మీ
రితనిన్ గూడుకనైక మత్యమున వర్తింపంగ మేలయ్యెడున్॥

మ॥ ఇతడే శ్రీహరియంశ సంభవుడితండే జ్యేష్ఠుడౌ లోకమా
న్య తిలక్ పోయిన దుఃఖమార్చిన ఘనుండౌ నీతడే యింకమీ
కతిసామర్థ్యము గల్గు నాయకుడు; నార్యావర్త దేశంపుదు
స్థితి మాన్పంగల ధీరపూర్ణుడితడే శ్రీ గాంధి దర్శించుడీ॥

షౌక॥

ఉ॥ స్వాగతమో మహాత్మ, మనసార నొసంగెడు స్వాగతంబు, నీ
యాగమ కారణంబున జయధ్వను లం బరవీధి మ్రోగగా
రేగె ధరాస్థలంబున; తరించెను భారతమాతృ జన్మ! నీ
వేగతి హైందవాళి కిక నే విధి వారల ముక్తిగాంచెదో॥

(అని పుష్పహారము వేయును.)

భా॥ మా॥

తే॥ గీ॥ నవయుగారంభ సమయమానందభరిత
మై, చిర నగవులన్ దేల నహహా! నేడు
నూతనవికాసమనెడు భానుండిదే మ
హాభ్యుదయుంబుదె జయజయనాదములను
గాంచినారలె గాంధియుగంబు వచ్చె॥

పుత్రులారా, ఇంక మీరందరీ మహాపురుషునితో కలసిమెలసి
ర్తించి ముక్తిమార్గము నరయుడు. మీకెల్లరకు జయంబగుగాక.
సంతోష సమయంబున మిమ్మొక విషయమడిగెద—

ఉ॥ కన్నులపండువయ్యెడు సుఖంబున మీరొకచోటగూడ నా
కన్నకుమారులార, ననుగంటిరె దీనతగుందుచుంటి, మీ
కన్నను వేరుచెప్పుకొనగా దగువారలులేరు నాకు, మీ
రెన్నడు స్వేచ్ఛదెచ్చెదరొ, యెన్నడు నాకు సుఖంబుగూర్తురో
యన్న విచారమున్ తనయులార, యికెట్టులనైన మాన్పుడీ॥

పాల్॥

మ॥ జననీ, మాకు శనిగ్రహంబెల తటస్థంబయ్యె, నాశ్చర్యమిా
శని యేడేండ్లదిగాక మాభువిని వాసంబేర్పడన్ హాయిగూ
ర్చుని సన్యాసుల మమ్ము జేయుచును నోరున్ జేయి బంధించి నా
శనమున్ జేసెడు, గానిచో నిటుల స్వేచ్ఛన్ బాసి వర్తింతుమే॥

షౌక

శా॥ తల్లీ, దీనత గుందుచుంటివను సంతాపంబులేదో కొ మా
యుల్లాబ్జంబుల; కాలకర్మవశమై యున్నారమేగాని భూ
కల్లోలంబడగించి నీకు సుఖమున్ గల్గింపలేమొకొ, ప
ర్థిన్ల్లంగా గలవింక గాంధిసుతు డేతెంచెన్ శనిన్ద్రుంచి, సి
కుల్లాసంబొనగూర్చు నాయకుడుగానుండన్ భయంబేటికిన్॥

గాం॥

మ॥ వినుడీ, సోదరులార, వత్సరములో విశ్వప్రయత్నంబులన్
జననీ దైన్యముబాపి స్వేచ్ఛనెటులే సాధించగాం బోదమిం
కను జాగేటికి, హైందవ ప్రజలకున్ దాస్యంబొకో! వాయునం
దన, భీష్మార్జున, ద్రోణభీములకు సంస్థానంబు దాసోసదా
సున కాస్థానముగాగ మారెనకటా చూడంగ శక్యంబొకో॥

కావున, సోదరులారా, అందరముగలసి ఒక్కసారి మాతృ
దేశస్మరణజేసి తత్క్షణమే కార్యదీక్షగైకొని పోవుదమురండు

(అందరునుగలసి) గేయము.

ధరామతల్లివి వరాలదేశము పరోపకారివి మాతరో
సరోవరంబులు గిరుల్ నదులు సొగసు రాన మెరసెడు దేవిరో
బిడ్డానబిడ్డల మొరాలకింపగ పరాకుసేయకు మమ్మరో
పరాత్పరుడు నీభరంబు దాల్చియు వరాలొసంగుత తల్లిరో॥

(అని పుష్పమాల వేసినమస్కరింతురు)

భ॥మా॥ పుత్రులారామిారందరును కార్యదీక్షగైకొని నాకు సంతోష
మునుగూర్ప నిశ్చయించుకొన్నందుకు తృప్తిజెందితి. మిాకొక్క

విషయమునుమాత్రము దెల్పినేనరిగెదను. నావరపుత్రుండగు
ప్రహ్లాదుని మిారెల్లరు నాదర్శముగా గొని ప్రవర్తింపవల
యును. ఆమహానీయుడు.

సీ॥ మదకరీంద్రంబులుపదములచే తన్ను
మర్దించి మర్దించి మట్టునాడు,
ఘోరసర్పంబులు క్రోధాగ్ని జ్వాలలన్
తన్నాహుతిగ జేయుచున్ననాడు,
కొండెరక్కసిమూక గొడ్డండ్లచేబూని
పరపరతనగొంతు నరుకునాడు,
భీకరాకార గంభీరభూతంబుల
టక్కరిజ్యేష్టలన్ జిక్కునాడు

తే॥ గీ॥ భానుడు సహస్ర కిరణాస్త్ర పాణియగుచు
కారుమబ్బుల కంపించు కరణిదోష
రామనామ తారకమంత్ర రసముద్రావి
పెనువిపత్తులలోనుండి స్వేచ్ఛవెడలి
నట్టి ప్రహ్లాదు సత్యాగ్రహవ్రతంబె
రాజమార్గంబు హైందవ నైజమునకు॥

కావున అట్టి పరమపావనమైనఅహింసామార్గమునునమ్మిమిమ్మాతి
సామర్థ్యముతో నడుపగల మహాత్మాగాంధి నాయకత్వమున
మిారెల్లరునుజయముగాంచుదురుగాత. మిాకుశుభమగుగాత.
సత్వరస్వారాజ్యప్రాప్తిగలుగుగాత.

(అని దీవించును.)

గాం॥ సోదరులారా, భారతమాత దెల్పిన సందేశమును
మనమందరమును వినియేయున్నాము. నామనవియేమనగా:—

రామదాసు చరిత్రయందలి—

“ఏతీరున నను దయజూచెదవో యినవంశోత్తమరామా॥” అను

కీర్తనవలె

మనదేశముభా—రతభువితద్ హిత—మాచరింపసమ—కట్టండీ
దేశముకై మన-చేనగుస్వల్పమె-చేసిపోవుదము-రారండీ॥మ॥
కన్నతల్లిభా-రతభువి; అమ్మకు-గలఋణమింతన-లేముసుడీ
జననిఋణముదీ-ర్పగమనదుయుధా - శక్తిసేవసే-తమురండీ॥మ॥
కష్టములేన్నే రానిండిది సుఖ- కార్యంబెల్లగు- నుడువండీ
అన్నిసహింతము-మృతినిరసింతము-అమ్మయెమనప్రా-ణమురండీ॥మ॥
శ్రీకృష్ణుడులో-కోద్ధరణకుజ-న్మించుటెచెఱసా-లనుసుండీ॥
కావుననికభయ-మేటికిచెఱకే-గ గనై ననుసి-ద్ధముగండీ॥మ॥

మరియొక్కసారి మాతృస్మరణజేసి మంగళపుష్పములర్పజల్లి,
ఇక శీఘ్రముగ పోయికర్తవ్యమునకు గడంగుదము రండు.
(అందరు వందేమాతరం అందురు.)

మంగళం

ఇంగ్లీషునోటు

శ్రీలతల్లి భవతుమంగళం
సురత్నగర్భ మాతృభూమిభవతుమంగళం॥
హిం-దూ-మా-తా
ధీరమహా-పూరుషులా-ధారులు నీ-పై
ధీరా-శూరా-వీరా-ఈ
కాలహరణ-మేల కరుణ-నేలుతరుణ-మో
ధరణీ-తరుణీ-వరనా-రీ
శ్రీభారతి-మాభాగ్యమ-యీభూమిమణీ
హైం-దవజననీ-సుం-దరధరణీ
సురనదిధర--వరగిరిభర-ధరసురధర-హిం
దూ-మా-తా
భక్తిమార్గదర్శినీ-దివ్యముక్తిదాయకీ
ధరిత్రి! శ్రీలతల్లి భవతుమంగళం॥
(తెరపడును).

తప్పొప్పుల పట్టిక

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
౨	౧౭	ఎక్కనుంచి	ఎక్కడనుంచి
౧౧	౧౧	అలావున్నది. మీకు	అలావున్నదిమీరు
౧౧	౧౬	తురా	దురా
౧౩	౧౫	రాప్తులు, నీకు	రాప్తులునాకు
౧౩	౨౦	"లలా"	"లల్లా"
౧౪	౯	మనస్సారగా	మనస్సార
౨౧	౨౩	ఆకారణముచే	ఆకారణమున నే
౨౬	౧	గాదలంచు	గాదలచు
౨౭	౨౦	అవుసరావుసర	అవుసరానవుసర
౨౯	౧	అట్టే	ఆట్టే
౨౯	౧౯	వారిళ్లకు	వాఁళ్లకు
౩౪	౧౪	వయస్సిద్దిపై	వయస్సిద్ధిఃపై
౩౪	౧౫	భారమంత	భారమెల్ల
౩౪	౨౧	లన్ దెంచుడీ	లందెంచుడీ
౩౫	౧౩	అపు	అవు
౩౫	౨౦	రాపణ	రావణ
౩౬	౧౧	విష్ణువుభ॥మాత	విష్ణువు
౩౭	౪	దీసుక	దీసికు
౩౮	౧౯	దాసుతుం	నాసుతుం
౩౯	౧౭	మేమిటో	మేటికో
౩౯	౧౮	వాక్క	వాక్కొ

౩౯	౧౯	యుంటివా	యుంటివో
౪౦	౪	బందువులకు	బందుగులకు
౪౦	౧౩	కంతయు	కెల్లయు
౪౨	౨౩	గంగాదర	గంగాధర
౪౪	౧	స్వర్ణా	స్వర్గా
౪౭	౨౧	చున్నారు	చున్నాడు
౪౯	౧	కృష్ణు	కృష్ణ
౫౦	౧౫	అలవ	ఆలవ
౫౦	౨౪	అనాగా	అలాగా
౫౫	౨	ఎప్పుడు	ఎప్పుడూ
౫౨	౪	గాంధిమహాత్మా	గాంధి మహాత్మా
౫౩	౧౭	జేరి	జేసి

57°

57°

END OF
TITLE